RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com


**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పంది్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 194 పేజీలు - 08 వెల - 02/- శుక్రవారం 06 జూన్ 2025

## స్థానిక ఎన్నికలకు
# కేబినేట్ ఆమోదం




- నెలాఖరులోగా లేదా జూలైలో స్థానిక ఎన్నికల నిర్వహణ
- ఉద్యోగుల డిఎ తదితర డిమాండ్లపై సానుకూలత
- ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమి
- కేబినేట్‌లో పలు అంశాలపై సుదీర్ఘ చర్చలు



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్5:** స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగానే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెలాఖరులోగా లేదా జూలైఓ ఎన్నికల నిర్వహణపై కసరత్తు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రిమండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. కేబినెట్‌లో ప్రధానంగా లోకల్ బాడీ ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈనెల చివరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వర్షాకాలం నేపథ్యంలో జూన్, జూలైలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ సాధ్యాసాధ్యాలపై చర్చించారు. అలాగే కాళేశ్వరంపై 300 పేజీల ఎన్డీఎస్ఏ రిపోర్ట్, 150 పేజీల విజిలెన్స్ రిపోర్ట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇచ్చారు. రిపోర్ట్‌పై మంత్రుల అభిప్రాయాలను సీఎం రేవంత్‌రెడ్డి తెలుసుకున్నారు. ఏపీలో పరిశ్రామికాభివృద్ధికి వివిధ జిల్లాల్లో ప్రభుత్వ భూములను బదిలీ చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్పెషల్ ఎక్సైజ్ సెస్ అమలు చేయాలని గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాశాఖలో మరో డైరెక్టర్ నియామకం

వివరాలు 2లో

# తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు

- స్టేటస్ రిపోర్ట్ వెంటనే ఇవ్వాలి
- ఆర్సీబి జట్టుకు సన్మానంపై పలు ప్రశ్నలు
- బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ




**అక్షర వేదం/బెంగళూరు, జూన్ 05:** చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు చేయాలని బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. మంగళవారం స్టేటస్ రిపోర్టును పరిశీలన చేస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. తొక్కిస్లాట ఘటనపై బెంగళూరు హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. ఘటనపై ప్రభుత్వానికి సంబంధించి వివరాలను అడ్వొకేట్ జనరల్ కోర్టుకు వివరించారు. రెండున్నర లక్షల మంది స్టేడియం వద్ద చేరుకున్నారని.. తొక్కిసలాట ఘటనలో 11 మంది మృతి చెందారని.. 56 మంది గాయాలు, 15 మంది డిశ్చార్జ్ అయ్యారని కోర్టుకు తెలిపారు. భద్రతాపరంగా అన్ని పటిష్టమైన చర్యలు చేపట్టామని ఏజే కోర్టుకు వివరించారు. ఇంతటి భారీ స్థాయి కార్యక్రమాలు జరుగుతుంటే ఎందుకు భద్రతాపరమైన చర్యలు తీసుకోలేదని చీఫ్ జస్టిస్ ప్రశ్నించారు. అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని కానీ ఊహించని విధంగా ఘటన జరిగిందని అడ్వొకేట్ జనరల్ తెలిపారు. తొక్కిసలాట జరిగిన సమయంలో అంబులెన్స్ లో ఉన్నాయా? అని సీజే ప్రశ్నించారు. స్టేడియం వెలుపలే అంబులెన్స్‌లు ఉన్నాయని.. అయితే లెక్కకు మించి గాయపడిన వారు ఉండటంతోనే కాస్త సమస్య వచ్చిందని ఏజే సమాధానమిచ్చారు. మెజిస్టేరియల్ విచారణకు ప్రభుత్వం ఆదేశించిందని... 15 రోజుల్లోనే ఘటనపై నివేదికను కోర్టుకు సమర్పిస్తామని తెలిపారు. స్టేడియంలోని 21 గేట్లు- తెరిచారా? అని కోర్టు ప్రశ్నించింది. మొత్తం గేట్లు- తెరిచామని అసలు ఎందుకు తొక్కిసలాట జరిగిందో విచారిస్తున్నామని

వివరాలు 2లో




## 25 కోట్ల మందిని పేదరికం నుంచి
# బయటపడేశాం

- ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్‌డిఎ కృషి
- ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ వెల్లడి



**అక్షర వేదం/న్యూఢిల్లీ, జూన్ 05:** పేద ప్రజల సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. ప్రజలను పేదరికం నుంచి బయట పడేయటానికి, వారు స్వయంసమృద్ధి సాధించేందుకు ఎన్‌డీఏ దశాబ్ద కాలంగా సాగిన పాలనలో పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొన్నట్లు తెలియచేశారు. 25 కోట్ల మందికి పైగా పేదరికం నుంచి బయట పడ్డారని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ గౌరవంగా జీవించడానికి వీలుగా.. సమ్మిళిత, స్వయం సమృద్ధి భారత్‌ను తయారుచేసేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తాము ప్రవేశపెట్టిన అన్ని పథకాలు పేదల జీవితాలను మార్చాయన్నారు. పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, జన్‌ధన్, ఆయుష్మాన్ భారత్ వంటివి ప్రజలకు ఇళ్లు, స్వచ్ఛమైన ఇంధనం,

వివరాలు 2లో

## మావోయిస్టులకు
# మరో భారీ ఎదురుదెబ్బ

- ఎన్‌కౌంటర్‌లో మరో అగ్రనేత సింహాచలం మృతి
- నెలలోపే నంబాల తరవాత మరో అగ్రనేత హతం
- సింహాచలంపై కోటి రివార్డు ఉన్నట్లు పోలీసుల ప్రకటన



**అక్షర వేదం/రాయ్‌పూర్, జూన్ 05:** మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్ష్మీ నరసింహాచలం అలియాస్ గౌతమ్ ఉన్నారు. ఆయన తలపై రూ. కోటి రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు కీలక మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. జిల్లాలో విస్తరించిన నేషనల్ పార్క్‌లో కాల్పులు కొనసాగుతున్నాయి. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు

వివరాలు 2లో

# నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ

- నేటి విచారణకు హాజరు కానున్న ఎంపి ఈటెల
- 9న హరీష్ రావు, 11న కెసిఆర్ విచారణకు హాజరు



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్5:** తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారణను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే రాజకీయ నాయకులకు కూడా నోటీసులు ఇచ్చింది. వీరిని విచారించేందుకు గురువారం కాళేశ్వరం కమిషన్ హైదరాబాద్‌కు చేరుకుంది. విచారణలో భాగంగా శుక్రవారం బిజెపి ఎంపి ఈటల రాజేందర్‌ను ప్రశ్నించనుంది. తర్వాత ఈనెల 9న బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు.. 11న మాజి సిఎం కెసిఆర్ ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన నుంచి ప్రారంభోత్సవం

వివరాలు 2లో




## ఫీజులు కట్టనందుకు
# ఇంత దాష్టీకమా..?

- స్కూళ్లు పెట్టింది కేవలం ఫీజుల కోసమేనా..?
- ఢిల్లీలోని ప్రైవేట్ స్కూలుకు హైకోర్టు చివాట్లు

**అక్షర వేదం/న్యూఢిల్లీ,జూన్5:** ఫీజులు రాబట్టుకునేందుకు విద్యార్థుల పట్ల దాష్టీకం ప్రదర్శించిన ఓ స్కూల్‌కు ఢిల్లీ హైకోర్టుగా గట్టిగా చివాట్లు పెట్టింది. స్కూళ్లు ఉన్నవి కేవలం ఫీజులు వసూలు చేయడానికే కాదని, విద్యాబుద్ధులు కూడా నేర్పించాలని తెలిపింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం వ్యవహరించిన తీరుపై దిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫీజు వసూలు విషయంలో యాజమాన్యం విద్యార్థుల పట్ల ప్రవర్తించిన తీరుపై అసహనం వ్యక్తం చేసింది. డబ్బు కోసం బహిరంగంగా విద్యార్థులను అవమానించడం సరికాదని పేర్కొంది.

వివరాలు 2లో

## చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను
# పడేయడం దారుణం

- వారికోసం అక్కడక్కడా ఊయలలుఏర్పాటు చేసే యోచన
- మహిళా స్వచ్ఛంద సంస్థలతో త్వరలో సమావేశం
- మేధోమధన సదస్సులో మంత్రి సీతక్క వెల్లడి



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్5:** త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని.. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయన్నారు. దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. బిడ్డలను పారేయకుండా.. ఆ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను తామే స్వీకరిస్తామని అన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేధో మధన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు- జరిగిన మేధో మధన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేధో మధన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు. ÷లంగాణ ఏర్పాటై 10 సంవత్సరాలైనా ఇప్పటికీ బాల్య

వివరాలు 2లో

## తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు

(మొదటి పేజీ తరువాయి)

అడ్వొకేట్ జనరల్ పేర్కొన్నారు.... ఇప్పటికే నిర్వాహకులకు నోటీ–సులు జారీ చేశామని స్పష్టం చేశారు. ప్రతి విచారణను పూర్తిస్థాయిలో వీడియో రికార్డింగ్ చేసి కోర్టులో ప్రవేశపెడతామని చెప్పారు. ఈ సందర్భంగా కోర్టులోని న్యాయవాది అడ్వొకేట్ జనరల్‌కు నాలుగు సూటి ప్రశ్నలు వేశారు. జరిగిన ఘటనలోని వాస్తవాలను కప్పిపుచ్చాలని చూస్తున్నారని... నాలుగు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరారు. క్రికెటర్లకు సన్మానం చేయాలని నిర్ణయించింది ఎవరు? ఆర్సీబీ నా లేక కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ నా... లేక రాష్ట్ర ప్రభుత్వామా...? రాష్ట్రం కోసం ఆడిన ఆటగాళ్లను సన్మానించడానికి రాష్ట్రానికి ఉన్న అర్హత ఏంటి? ఎందుకు అలా చేయాలని అనుకున్నారు? విధాన సౌధ, చిన్న స్వామి స్టేడియంలో రెండు చోట్ల కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన అవసరమేంటి? రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భద్రతా పరమైన చర్యలు ఏంటి? ఈ ప్రశ్నలకు అడ్వకేట్ జనరల్ సమాధానాలు చెప్పాలని లాయర్ కోరారు. విచారణ అనంతరం వెల్లడిస్తామని సమాధానం చెప్పారు.

## 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం

(మొదటి పేజీ తరువాయి)

బ్యాంకింగ్, హెల్త్‌కేర్, గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించాయి. మోదీ సర్కార్ 3.0 ఏర్పడి జూన్ 9 నాటికి ఏడాది పూర్తి కానుంది. దీంతో ఆయన 11 ఏళ్లపాటు నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగినట్లవుతుంది. ఈసందర్భంగా బుధ వారం ఏర్పాటు చేసిన మంత్రివర్గ సమావేశంలో మోదీ మాట్లా డుతూ.. ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశిరచుకొని.. వాటిని సాధించేం దుకు ఉత్సాహంగా పనిచేయాలని సహచరులకు సూచించారు. ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

## స్థానిక ఎన్నికలకు కేబినేట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టాలని మంత్రి మండలి నిర్ణయించింది. విద్యుత్ శాఖలో 300 పోస్టుల క్రియేషన్‌కు ఆమోదించింది. ఉద్యోగుల డిమాండ్లపై సుదీర్ఘంగా తెలంగాణ కేబినెట్ చర్చించింది. అధికారుల కమిటీ నివేదికపై మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల డీఏ, ఆరోగ్య భద్రత సహా.. పెండింగ్ బిల్లుల అంశాల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. జహీరాబాద్ ఇండస్ట్రియల్ అథారిటీ– ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మహిళా సంఘాలకు బీమా నిధుల విడుదలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమిని కేటాయిస్తూ కేబినెట్ ఆమోదించింది. కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి యూనివర్సిటీ– కార్యకలాపాలు ప్రారంభించనున్నారు. దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కేరాఫ్‌గా కొత్తగూడెం నిలిచింది. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీతో తెలంగాణ ఖ్యాతి పెరుగనుంది. ఈ సందర్భగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ– సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వరకు జరిగిన అన్ని అంశాలపై ప్రశ్నల వర్షం కురుపించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతలోపాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం కమిషన్ శుక్రవారం నుంచి రాజకీయ ప్రతినిధులను విచారించనున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, డిజైన్, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక అంశాలు వంటి వాటిపై కమిషన్ ఇప్పటికే నీటిపారుదల శాఖ ఇంజినీర్లను, రిటైర్డ్ ఇంజినీర్లను, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి అఫిడవిట్లను స్వీకరించి వాటి ఆధారంగా జస్టిస్ పిసి ఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా కంట్రోలర్ అండ్ అడిటర్ జనరల్(కాగ్), నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ–(ఎన్‌డిఎస్‌ఎ) నివేదికలను కూడా కమిషన్ పరిగణలోకి తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఈటలను శుక్రవారం కమిషన్ ముందు హాజరు కానున్నారు. 9వ తేదీ సోమవారం రోజున నీటిపారుదల శాఖ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కమిషన్ ముందుకు రానున్నారు. ఈనెల 11వ తేదీ బుధవారం రోజున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కూడా కమిషన్ విచారించనున్నది. రాజకీయప్రతినిధుల విచారణలు తదుపరి కమిషన్ తుది నివేదికను ఈనెలాఖరులోగా ప్రభుత్వానికి అందజేస్తుంది.

## నేడు యాదాద్రికి సిఎం రేవంత్

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్5:** యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనులకి శంకుస్థాపన చేయనున్నారు. గంధమల రిజర్వాయర్‌కి , ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి, యాదగిరిగుట్ట వేద పాఠశాలకి శంకుస్థాపన చేస్తారు. యాదగిరిగుట్ట మెడికల్ కాలేజీకి ఫౌండేషన్ స్టోన్ వేయనున్నారు. తుర్కపల్లి పబ్లిక్ మీటింగ్‌లో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించనున్నారు.

## మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి.ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం ఆయన స్వగ్రామం. కాగా, ఈ ఘటనలో పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెలరోజుల్లోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపుర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు– లక్ష్మీ నరసింహాచలం మృతిచెందాడు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి బాలకృష్ణ రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం. గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఇంద్రావతి –టైగర్ రిజర్వ్‌లో మావోయిస్టు సీనియర్ నేతలు ఉన్నట్లు భద్రతా దళాలకు పక్కా సమాచారం అందడంతో.. డీఆర్‌జీ, ఎస్‌టీ–ఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున దళాలు– మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగినట్టు సమాచారం. బీజాపుర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు. అయితే సుధాకర్ మృతికి సంబంధించి ఎటువంటి ప్రకటను ఆయన జారీ చేయలేదు. బీజాపుర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ఆరునెలల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీ–కి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్‌కౌంటర్ చేయడం గమనార్హం. ఇక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్ట్ పార్టీ మాజీ ప్రెస్ ఇన్‌ఛార్జి బండి ప్రకాశ్, స్పెషల్ జోన్ కమిటీ–సీనియర్ లీడర్ పాపారావు కూడా అక్కడే ఉన్నట్లు తమకు సమాచారం అందినట్లు– బస్తర్ ఐజీ పి.సుందర్ రాజు ప్రకటన జారీ చేశారు. ప్రకాశ్ మావోయిస్టుల నియామకాలు, ప్రచారం, దక్షిణ బస్తర్‌లో కార్యకలాపాలను పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఇతడిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఇక పాపారావు గెరిల్లా యుద్ధతంత్ర నిపుణుడు. ఉచ్చులు పన్నడంలో దిట్టగా పేరుంది. చాలా ఐఈడీ ఇతర దాడుల్లో అతడు మోస్ట్‌వాంటెడ్‌గా ఉన్నాడు. అతడిపై రూ.20లక్షల రివార్డు ఉంది. వీరిద్దరికి సంబంధించిన సమాచారం వెల్లడి కాలేదు. కేవలం మూడు వారాల వ్యవధిలో అగ్రనేతలను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా చత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోలు లొంగిపోయారు. మరోవైపు ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మృతి

**- తెలంగాణ ప్రభుత్వానికి ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసులు**



**అక్షర వేదం/న్యూఢిల్లీ, జూన్ 05:** పోలీసుల టార్చర్ కారణం గా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాల ధారంగా తెలంగాణ ప్రభుత్వానికి జాతీయ మానవ హక్కుల సంఘం నోటీసులు జారీ చేసింది. ఇటీవల రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో యువకుడి మరణంపై రెండు వారాల్లో సమాధానం చెప్పాలంటూ నోటీసులు ఇచ్చింది. పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాలను ఎన్‌హెచ్‌ఆర్సీ పరిగణలోకి తీసుకుంది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న జాతీయ మానవ హక్కుల సంఘం.. ప్రభుత్వానికి నోటీ–సులు జారీ చేసింది.అలాగే ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ డీజీపీకి కూడా ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీ–సులు పంపింది. దీనిపై రెండు వారాల్లోగా వివరణాత్మక నివేదిక ఇవ్వాలని కోరింది. మీడియా కథనాల్లో విషయాలు నిజమైతే, బాధితుడి మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించినట్లు–గా భావించాల్సి వస్తుందని కమిషన్ పేర్కొంది.

## మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం వద్దు

- మాస్కులు ధరించే పరిస్థితి రావద్దన్న పొన్నం
- తార్నాక ఆర్టీసీ ఆస్పత్రికి పర్యావరణ అవార్డు

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్5:** మొక్కలను నాటడంలో నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు ఆక్సిజన్ మాస్కులు పెట్టుకునే పరిస్థితి వస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో మంత్రి మొక్కలు నాటారు. కాలుష్య నియంత్రణ చేయకపోవడంతో అనేక రకాల వ్యాధులు వస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని.. వాటిని సంరక్షించుకోవాలని కోరారు. ఇదిలావుంటే తెలంగాను రోడ్డు రవాణ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న తార్నాక ఆస్పత్రికి పర్యావరణ అవార్డు లభించింది. టీ–జీఎస్ ఆర్టీసీ తార్నక ఆస్పత్రికి ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు దక్కింది. పర్యావరణ పరిరక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు ఈ అవార్డు లభించింది. ప్రభుత్వఆస్పత్రుల కేటగిరిలో బయోమెడికల్ వేస్ట్ మేనేజ్ మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ తగ్గింపులో ఆస్పత్రి చేసిన కృషికి గాను ఈ అవార్డు వచ్చింది. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని సనత్ నగర్ టీ–బీపీసీబీ కార్యాలయంలో ఈ అవార్డును ఆస్పత్రి బృందానికి మంత్రి ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈ అవార్డును టీ–జీఎస్ఆర్టీసీ ఆస్పత్రి బృందానికి ముఖ్యఅతిథిగా వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి కొండా అందజేశారు. తార్నాక ఆస్పత్రికి ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు లభించడం పట్ల ఆ సంస్థ ఎండీ సజ్జనార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ఆస్పత్రిలో ఆరోగ్య సంరక్షణను మెరుగుపర్చడం తోపాటు–, పర్యావరణ పరిరక్షణ కొనసాగించేందుకు ప్రేరణ అని అన్నారు ఆస్పత్రిలో బయో–మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ఎలాస్టిక్ వేస్ట్ తగ్గింపు, ఘన వ్యర్థాల నిర్వహణ పకడ్బందిగా చేస్తోన్న వైద్యులు, సిబ్బందిని ఈ సందర్భంగా సజ్జనార్ అభినందించారు.

## ఇథనాల్ కంపెనీకి వ్యతిరేక ఆందోళన

- 57మందిపై కేసులు నమోదు చేసిన పోలీసులు
- 12మంది అరెస్ట్..రిమాండ్‌కు తరలింపు

**అక్షర వేదం/జోగులాంబ గద్వాల, జూన్5:** గద్వాల జిల్లా రాజోలి మండలం, పెద్ద ధన్వాడ గ్రామ సమీపంలో 35 ఎకరాల్లో గాయత్రి ఇథనాల్ కంపెనీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన ఆందోళన కేసులో 57 మంది రైతులపై కేసులు నమోదు చేశారు. అందులో 12 మంది రైతులను గురువారం రిమాండ్‌కు తరలించగా 40 మంది రైతులు పరారీలో ఉన్నారని, 5 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఫ్యాక్టరీ నిర్మాణం దగ్గర 12 గ్రామాల రైతులు కంపెనీ నిర్మాణం చేపట్టే ప్రదేశంలో భారీ వాహనాలను, యంత్ర సామాగ్రిని, కూలీల పూరి గుడిసెలు, కంటైనర్లను తగులబెట్టి సుమారు రూ 40 లక్షల ఆస్తిని నష్టపరిచినట్లు– యజమాని మంజునాథ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికి 57 మందిపై కేసు నమోదు చేయగా 12 మందిని గురువారం అరెస్ట్ చేసి గద్వాల కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించారు.తెలంగాణ రాష్ట్రంలో నేటికి ఆంధ్ర పెత్తనం ఇంకా పోలేదనడానికి ఈ సంఘటనే నిదర్శనమని, పచ్చని పొలాలో చిత్తూరు జిల్లా మదనపల్లి టౌన్‌కు చెందిన కంపెనీ నిర్వాహకుడు మంజునాథ్ ఇథనాల్ కంపెనీ తెచ్చిన మంట 12 మంది గ్రామాల రైతులు పిల్ల, జల్ల, గూడు విడిసిన పక్షులా బతుకులు ఛిద్రమయ్యాయి. ఈ దుస్థితికి తెచ్చిన యజమానిపై గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. ఇథనాల్ కంపెనీ వద్దని పలుసార్లు జిల్లా కలెక్టర్‌కు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నా మాపై, మా 12 గ్రామాల రైతులపై చిత్తశుద్ధి లేకుండా కంపెనీకి వత్తాసు పలికే అధికారులు, నాయకులపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు– తెలుస్తోంది. ఈ సంఘటనలో 40 మంది రైతులపై కేసులు నమోదు కాగా గురువారం గద్వాల కోర్టులో హాజరు పరచి 12 మంది చిన్న ధన్వాడ, పెద్ద ధన్వాడ గ్రామాలకు చెందిన జయరాం రెడ్డి, రెహమాన్, నాగరాజు, కురువ చెన్నయ్య, డీలర్ నాగరాజు, నరసింహ, కురువ నారాయణ, కురువ శివన్న, కొంకల నరసింహ, కెఎంఎస్ శ్రావణ్, వీరన్న, రాజేంద్ర ప్రసాద్ అ నే రైతులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు.

## చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం

(మొదటి పేజీ తరువాయి)

వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని ప్రకటించారు.మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామని అన్నారు. బాల్య వివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభల్లో, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో బాల్య వివాహల వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. ఐసీడీఎస్ పథకాలకు తెలంగాణ ప్రాంతంలోనే బీజం పడిందన్నారు.1972లో మహబూబ్‌నగర్‌లో ఫ్రీడమ్ ఫైటర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఐసీడీఎస్ ప్రారంభించారని అన్నారు. ఆ అనుభవాల ఆధారంగానే దేశవ్యాప్తంగా ఇందిరా గాంధీ ఐసీడీఎస్ స్కీంను విస్తరింపజేశారని తెలిపారు. అంగన్వాడీ సేవలకు ఆరాధ్యులుగా దుర్గాబాయి దేశ్‌ముఖ్, ఇందిరా గాంధీ నిలిచారని చెప్పుకొచ్చారు. వారి ఆదర్శంగా అంగన్వాడీ సేవలను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. ఈ ఏడాది వేయి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. అంగన్వాడీ గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని.. కాబట్టి దేశ భవిష్యత్తును లిఖించేది అంగన్వాడీ సిబ్బంది అని తెలిపారు. కరీంనగర్‌లో ప్రతీ శుక్రవారం అంగన్వాడీ సిబ్బంది గ్రామస్తులతో సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. అదే విధంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల అడ్మిషన్లను , హాజరును పెంచాలని మంత్రి ఆదేశించారు. ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు రక్షణ కరువవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీంలను ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని హెచ్చరించారు. అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు తప్పవన్నారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని మంత్రి సీతక్క వెల్లడించారు.

## ఫీజులు కట్టనందుకు ఇంత దాష్టీకమా..?

(మొదటి పేజీ తరువాయి)

ద్వారకాలోని ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం 30మందికి పైగా విద్యార్థుల పట్ల దారుణంగా ప్రవర్తించింది. వారి తల్లిదండ్రులు సమయానికి ఫీజు చెల్లించడంలో విఫలమయ్యారనే కారణంతో బహిరంగంగా వారిని అవమానించింది. విద్యార్థులను స్కూల్ జాబితాలో నుంచి తొలగించింది. వారిని స్కూల్‌కి రాకుండా చేసింది. అందుకోసం సిబ్బందిని కూడా నియమించింది. దీనిపై కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. పాఠశాల యజమాన్య చర్యపై అసహనం వ్యక్తం చేసింది. కేవలం డబ్బు కోసం విద్యార్థుల పట్ల ఈ విధంగా ప్రవర్తించడం సరికాదు. ఫీజు కోసం వారిని బలవంతం చేయడం, బెదిరించడం ఆమోదయోగ్యం కాదు. విద్యార్థిని మానసికంగా వేధించడమే అవుతుంది. పాఠశాలలు వాణిజ్య సంస్థల్లా ప్రవర్తించ కూడదు. విద్యార్థులను లోనికి రానివ్వకుండా చేయడం విద్యా సంస్థల ప్రాథమిక ధర్మానికి విరుద్ధం అని వ్యాఖ్యానించింది. డబ్బు అర్జించడమే లక్ష్యంగా పాఠశాలలు నెలకొల్పలేదు. విద్యార్థులకు చదువు తో పాటు విలువలు కూడా నేర్పించడం దాని ప్రధాన విధి. పాఠశాలలకు ఫీజుల చెల్లింపునకు సంబం ధించి కోర్టు జారీ చేసిన ఆదేశాలు తల్లిదండ్రులు తప్పక పాటించాల్సి ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది.

## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సీరియస్

- హుటాహుటిన ఎఐజి ఆస్పత్రికి తరలింపు
- ఆస్పత్రికి వెళ్లి పరిస్థితిని తెలుసుకున్న హరీష్ రావు



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్5:** హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ను వెంటనే గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. గుండె సంబంధిత సమస్యతో అస్వస్థతకు గురైనట్లు గుర్తించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి ఆందోళనకంగా ఉన్నట్టు సమాచారం. మాజీ మంత్రి హరీశ్‌రావు, పలువురు భారాస నేతలు ఏఐజీ ఆసుపత్రికి చేరుకుని గోపీనాథ్ ఆరోగ్యపరిస్థితి తెలుసు కున్నారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో చికిత్స కొనసాగుతోందని హరీశ్‌రావు తెలిపారు. ప్రస్తుతం మాగంటి ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు– సమాచారం. ఏఐజీ ఆస్పత్రి వర్గాలు హెల్త్ బులిటెన్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రి పాలయ్యారని తెలియటంతో మాజీ మంత్రి హరీష్ రావుతోపాటు– పలువురు బీఆర్ఎస్ నేతలు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. మాగంటి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితిపై హరీష్ రావు స్పందించారు. ఆయన మాట్లా డుతూ.. 'ఎమ్మెల్యే మాగంటి ఐసీయూలో ఉన్నారు. ఆయనకు చికిత్స కొనసాగుతోందని తెలిపారు.





## వన మహోత్సవంలో మొక్కలు నాటిన చెన్నూర్ ఎమ్మెల్యే

**అక్షర వేదం/చెన్నూరు మే 05:** మంచిర్యాల జిల్లా చెన్నూర్ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన వన మహోత్సవంలో పాల్గొన్న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.వన మహోత్సవంలో భాగంగా చెన్నూర్ మున్సిపాలిటీ ఆవరణలో మొక్కలు నాటిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.అనంతరం చెన్నూర్ మున్సిపల్ కార్యాలయ సిబ్బందికి శానిటరీ కిట్ లను పంపిణీ చేసిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ



**అక్షర వేదం/కోటపల్లి మే 05:** మంచిర్యాల జిల్లాచెన్నూర్ నియోజకవర్గంలోని కోటపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.మండలంలోని కొల్లూరు, రాంపూర్, దేవులవాడ, రాజారం, అన్నారం, లక్ష్మీపూర్, వెల్మపల్లి,బబ్బర్ చిల్క గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేయడానికి వచ్చిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి ఘనంగా స్వాగతం పలికాన గ్రామస్తులు.బాణా సంచా కాల్చి డప్పు సప్పుల్లతో స్వాగతం పలికిన రాజారం గ్రామస్తులు.గ్రామంలో అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేసిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.

## డాక్టర్ గంగాసాగర్‌ను సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 5:** మెట్ పల్లి పట్టణం కి చెందిన ప్ర. ముఖ పిల్లల వైద్య నిపుణులు ఇం డియన్ మెడికల్ అసోసియేషన్ రాజ్యాంగ సవరణలు రాష్ట్ర స్థానిక శాఖల ధ్రువీకరణ జాతీయ కమిటీ మెంబర్ గా ఎన్నికైన డాక్టర్ గంగసాగర్ ను గురువారం మెట్ పల్లి వ్య వసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ శాలువాతో సత్క రించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బు దిన్ పాషా,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మా రుతి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్ తదిత రులు ఉన్నారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ప్రారంభం

**అక్షర వేదం/కోరుట్ల జూన్ 5:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథ కాన్ని ప్రారంభించారు.ఈ పథకం ద్వారా సామాన్యునికి సొంత ఇల్లు ఉండాలని అటువంటి ప్రధానమం త్రి ఆశయం వారి ఆశయాన్ని మెట్ పల్లి మాజీ శాసనసభ్యులు తుమ్మ ల వెంకటరమణారెడ్డి సోదరుడు సంజన బిల్డర్ అధినేత తుమ్మల శ్రీనివాస్ రెడ్డి ఈ యొక్క పథకాన్ని 100 శాతం సామాన్యులకు అంది విధంగా అపార్ట్మెంట్లు నిర్మాణం చేసి అందరికీ ఇల్లు ఉండాలని అటు వంటి ప్రధాన మంత్రి కలను నెరవే ర్చినందు కు ఢిల్లీలో పిఏఎంవై సం స్థ సిఎండి దీక్షిత దాస్ చేతుల మీ దుగా అవార్డు ను తుమ్మల శ్రీనివా స్ రెడ్డి అందుకోవడం జరిగింది.పలువురు అభినందిం చారు



## క్వాలిటీ సర్టిఫికెట్‌ను పరిచయం చేసిన ఆశీర్వాద్ ఆటా

**● ఆశీర్వాద ఆటా నూతన ప్రచారకర్తగా ప్రముఖ నటి స్నేహ**




**ఆదిలాబాద్, జూన్ 05 (అక్షర వేదం) :** భారత దేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్ గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ లలో 'క్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతో నాణ్యత హామీని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్, అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. నాణ్యత హామీ? పేరుతో గురువారం నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహాను తమ బ్రాండ్ అంబాసిడర్ గా పునః పరిచయం చేసిందన్నారు. దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు. ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగ దారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగదారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్ తో అందజేస్తున్నామని అన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు. ఆశీర్వాద్ తో, శ్రేష్టతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుండి ఆటా వరకు శ్రేష్టత యొక్క ప్రయాణాన్ని ప్రధానాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియ జేస్తుందన్నారు.గోధుమపిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్, ప్రోటీన్ తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించ బడుతుందని చెప్పారు.

## పదవ తరగతి ప్రతిభ పురస్కారాల భాగంగా విద్యార్థులను సన్మానించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం,చాగదోన గ్రామానికి చెందిన,%ూ%.చరన్,తండ్రి మార్కు కేటీదొడ్డి మండలంలో పదవ తరగతి వరకు విద్యను అభ్యసించి 2024,25 సంవత్సరములో 10వ తరగతి పరీక్షలు రాసిన ఫలితాలలో గట్టు మండలంలోని ప్రథమ స్థానంలో 600 గాను 574 మార్కులు సాధించాడు.మన రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకుల 147 పాఠశాలలో 150 మంది విద్యార్థులు 574 మార్కులు వచ్చిన,విద్యార్థులకు ఐ.ఏ.ఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్లబ్ హైదరాబాదు నందు నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే ఆర్గనైజేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర బి.సి.మంత్రివర్యులు,పొన్నం ప్రభాకర్,మహాత్మ జ్యోతిరావు పూలే ఆర్గనైజేషన్ సెక్రటరీ సైదులు చేతుల మీదుగా,కేటీదొడ్డి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కే.శ్రీనివాసరావు నీ,ప్రశంస పత్రంతో పాటు శాలవుతో సన్మానించి అభినందించారు.గట్టు మండలంలో ప్రథమ స్థానం వచ్చిన విద్యార్థికి 10.000,రూపాయల నగదు, పురస్కారంతోపాటు ప్రశంసా పత్రము మెమొంటో అందజేసిన మంత్రివర్యులు,మరియు,సెక్రెటరీ సైదులు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి పర్యావరణాన్ని కాపాడాలి



**అక్షర వేదం/అయిజ/అలంపూర్:** బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు,ఎస్. రామచంద్రారెడ్డి,నేడు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ అయిజ మండలం బింగిదొడ్డి గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది.ప్రియతమ నేత మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు,రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి,ఆదేశానుసారం మరియు పాలమూరు పార్లమెంటు సభ్యురాలు,అయిన డీకే అరుణమ్మ సూచన మేరకు,ఈ కార్యక్రమానికి విచ్చేసిన రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ,పర్యావరణ దినోత్సవం సందర్భంగా,ప్రతి ఒక్కరు తన తల్లి పేరిట మొక్కలు నాటాలి ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం జీవన ప్రమాణ రేటు స్వచ్ఛమైన మానవుని యొక్క మనుగడ పెరుగుతుంది.ప్రతి పౌరుడు,కనీసం 3,మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పై ఉన్నది చెట్లు ఉండడం వల్ల వాతావరణం మంచి గాలి,నీరు,వాతావరణం ఆరోగ్యం,ఇలా ఎన్నో మంచి ఉపయోగాలు ఉన్నాయి.చెట్లు ఉండడం వల్ల కార్బన్డయాక్సైడ్ ను చెట్లు పీలుస్తూ మనకు అంటే మానవులకు కావలసిన మంచి ఆక్సిజన్ ఇచ్చే గుణం స్వభావం ఒక చెట్లకు మాత్రమే ఉన్నది కావున ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని చేసి సమాజానికి తోడ్పాటు అవుతారని ఈ కార్యక్రమంలో తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి అయిజ పట్టణ ఉప అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్,ధూప,దీప,నైవేద్య, జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు, పల్లెష్,లక్ష్మన్న,మల్లేష్,శివన్న, మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ప్లాంటేషన్ మేనేజర్ సురేష్‌కు ఉత్తమ పనితీరు అవార్డ్




**అక్షర వేదం/జైపూర్ మే 05:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండల అధికారికి తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ (టీజీఎఫ్డీసీ ) మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గా పనిచేస్తున్న గోగు సురేష్ కుమార్ గురువారం ఆ సంస్థ డివిజనల్ మేనేజర్ శ్రీశ్రావణి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని టీజీ ఎఫ్ డీసీ డివిజన్ కేంద్ర కార్యాలయమైన కాగజ్ నగర్ లో గురువారం జరిగిన కార్యక్రమం లో ఈ అవార్డు అందుకున్నారు. టీజీ ఎఫ్ డీసీ ఏర్పడి దశాబ్ది కాలం పూర్తి అయిన సందర్భంగా ప్లాంటేషన్ ల నిర్వహణ లో ఉత్తమ పనితీరు కు గాను ప్రోత్సాహకంగా ఈ అవార్డు అందజేసినట్లు ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ తెలిపారు.

## డివిజన్ల పునర్విభజన అధికార పార్టీ నేతల కోసమా...?

**● ప్రజలకు అనుకూలంగా పారదర్శకంగా చేయండి: మద్దెల దినేష్**



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్05:** రామగుండం నగర పాలక సంస్థ డివిజన్ల పునర్విభజన ముసాయిదా నోటిఫికేషన్ గందరగోళంగా ఉందని, ఎలాంటి పారదర్శకత చూపలేదని, ఎదో చేశామా అంటే చేసామనే హడావీడిగా డ్రాఫ్టింగ్ నోటిఫికేషన్ తయారు చేసారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఆరోపించారు. గురువారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఇంచార్జ్ కమిషనర్ అరుణ శ్రీ ని కలిసి మద్దెల దినేష్ వినతి పత్రం అందజేశారు. అనంతరం దినేష్ మాట్లాడుతూ.. చాలామంది ఓటర్లను లెక్కించకుండానే కేవలం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోనే సిబ్బంది కూర్చొని మొక్కుబడిగా ముసాయిదా తయారు చేసారని ఆగ్రహం వ్యక్తం చేసారు. కొన్ని డివిజన్లలోని ఓటర్లను పరిగణనలోకి తీసుకోకుండా, పార్ట్ అని పొందుపరచడం అయోమయానికి దారితీస్తోందన్నారు. ఓటరు జాబితా పొంతన లేకుండా ఉండడం పట్ల పలువురు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూన్నారని అన్నారు. 5వ ఇంక్లైన్, పరుశురాం నగర్ 33వ డివిజన్ గా ప్రస్తుతం కొనసాగుతుంది ఇందులో సుమారు 32వందల ఓట్లు ఉండగా ఇందులోనుండి పరుశురాం నగర్ ప్రత్యేక డివిజన్ సృష్టించి 33వ డివిజన్ లో సంబంధం లేని తిలక్ నగర్, విఠల్ నగర్ ఓట్లను చేర్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 33వ డివిజన్ లోని 5ఇంక్లైన్ లోని సుమారు ఆరు నుండి ఎనిమిది వందల ఇండ్లను ముసయిదా లో కనపడకుండా చేయడంలో ఆంతర్యం ఏమిటని, అధికార పార్టీ నేతలకు అనుకూలంగా ఉండేందుకు కోసమా.. అధికారులు కష్టపడుతున్నారని ప్రశ్నించారు. తొలగించినవన్నీ దాదాపు దళిత సామజిక వర్గంకు చెందిన ఇండ్లు ఓటర్లే అని, దాని వల్ల రిజర్వేషన్లు మారిపోయే విధంగా అధికార పార్టీ నేతలు అధికారులు కలిసి ఈ తతంగం నడిపిస్తున్నారా అని ప్రశ్నించారు. డివిజన్ లలో పర్యటిస్తూ ప్రజాభిప్రాయ సేకరణ చేస్తూ అధికార పార్టీ నేతలకు అనుకూలంగా కాకుండా ప్రజలకు అనుకూలంగా విభజన ప్రక్రియ కొనసాగించాలని మున్సిపల్ అధికారులకు డిమాండ్ చేశారు. దళిత డివిజన్ల రిజర్వేషన్లకు భంగం కలిపిస్తే హై కోర్టును ఆశ్రయిస్తామని దినేష్ హెచ్చరించారు.

## విద్య హక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయులను నియమించాలీ

**● జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండల యువ నాయకులు గాజుల కృష్ణ రెడ్డి డిమాండ్ ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ,మా ప్రభుత్వ పాఠశాలలో 2025-2026 విద్య సంవత్సరం ప్రారంభం నుండే అవసరమైన ఉపాధ్యాయులను నియమించండి.**



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** జోగులాంబ గద్వాల జిల్లాలో, ఎం.పి.పి.ఎస్.మరియు,జెడ్.పి.హెచ్.ఎస్.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తగిన టీచర్లు లేక చాలా మంది విద్యార్థులు,విద్య, నైపుణ్యం కోల్పోయే పరిస్థితి ఉందన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థులకు అను గుణంగా ఉపాధ్యాయులను నియమించాలని అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంకు ప్రాధాన్యత ఇవ్వాలని గాజుల కృష్ణ రెడ్డి కోరారు.తల్లి దండ్రులతో సంతకాల సేకరణ చేశారు.ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి.ఎఫ్.కో,కన్వీనర్ గోవిందు,సభ్యులు ప్రహ్లాద్ నాయుడు,కె.గోపాల్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు కార్తీక్,నారం రంగస్వామి,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ నెట్వర్క్ నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది

**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి/జూన్ 05:** స్వేరోస్,నెట్వర్క్,నూతన జిల్లా కమిటీని,రాష్ట్ర నాయకులు దేవన్న సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కో,కన్వీనర్ నల్లబోతుల కర్ణాకర్ హాజరయ్యారు అధ్యక్షులు,అంజి,జిల్లా అధ్యక్షులు బండారి సునంద్,జనరల్ సెక్రెటరీ గోపాల్ రెడ్డి,ఉపాధ్యక్షులు,1.రఫీ 2.సురేష్,3.రమణయ్,4.బీసన్న అధికార ప్రతినిధి,వేమన్న కోశాధికారి,మధు జాయింట్ సెక్రెటరీస్,1.కృష్ణారెడి 2. ఆనంద రాజ్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ 1.విజయ్,2.అశోక్ కార్యవర్గ సభ్యులు,1.సుధాకర్,ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ జిల్లా అధ్యక్షులు బండారి సునంద్,మాట్లాడుతూ నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినటువంటి రాష్ట్ర కమిటీకి మరియు మరీ ప్రత్యేకంగా మా సుప్రీం స్వేరో డాక్టర్.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదే విధంగా నేను స్వేరోస్ ను ఈ జిల్లాలో ముందుకు తీసుకెళ్లి ప్రతి మండలాలలో మరియు గ్రామాలలో అంబేద్కర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ స్వేరోస్ యొక్క ముఖ్య నినాదాలను అనగా అక్షరం, ఆరోగ్యం,ఆర్థికం,మరియు ఆత్మగౌరవం,అనే ఈ నినాదాలను ముందుకు తీసుకెళ్లి నేను స్వేరోస్ బలపరుస్తానని నేను ఈ విధంగా తెలియజేస్తా ఉన్నానని బండారి సునంద్ అన్నారు.అదే విధంగా ఈ జోగులాంబ గద్వాల జిల్లాలలో చదువుకు దూరంగా ఉన్న ఈ జిల్లాను ఉన్నత స్థాయిలో తీసుకెళ్లే విధంగా నేను పని చేస్తా అని మాట ఇస్తున్న అని అన్నారు.నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినటువంటి జిల్లా కమిటీకి మరియు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మరియు మా ఈ జిల్లా కమిటీలో ఉన్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలపడం జరిగింది.



# సీడ్ ఆర్గనైజర్ల చేతుల్లో మోసపోయిన రైతులకు న్యాయం చేయాలి

- సీడ్ పత్తి రైతులకు తీవ్ర అన్యాయం.
- ఏ,కంపెనీ లేబుల్ లేకుండా శాంపిల్ ఎలా తీశారు?
- కేవలం ఆర్గనైజర్లతో రైతులు లేకుండా సమావేశాలా.
- బహిరంగంగా సమాచారం ఇచ్చి రైతులతో సమావేశాలు నిర్వహించాలి.
- మోసపోయిన సీడ్ పత్తి రైతులతో కలిసి విలేఖర్ల సమావేశంలో పాల్గొన్న.
- ఎన్.హెచ్.పి.ఎస్.జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.



**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి/జూన్ 05:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సీడ్ పత్తి కంపెనీలు మరియు ఆర్గనైజర్ల చేతుల్లో మోసపోయిన రైతులకు న్యాయం చేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలోని సీడ్ పత్తి రైతులతో కలిసి, ఎన్.హెచ్.పి.ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ విలేఖర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆర్గనైజర్లు అనేక రకాలుగా మమ్మల్ని అన్యాయం చేస్తున్నారని, ఫెయిల్ అయ్యాయని శాంపిల్ ప్యాకెట్లు రైతులు తీసుకొని వస్తే వాటిని పరిశీలించగా శాంపిల్ ప్యాకెట్లపై ఎలాంటి కంపెనీల లేబుల్ లేవని మరి ఆ శాంపిల్ ఏ కంపెనీలో తీశారని ప్రశ్నించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వాస్తవానికి విత్తన,పత్తి,ఈ ప్రాంతంలో వచ్చిన నాణ్యత మరెక్కడ రాదని కేవలం ఆర్గనైజర్లు చేసే మోసాల వల్ల,విత్తనాలను కంపెనీలకు ఇవ్వకుండా సగంకు పైగా బయట మార్కెట్లో లేదా చిన్న కంపెనీలకు అమ్ముకోవడం లాంటి తదితర మోసాల వల్ల కంపెనీలు విసుగు చెందాయని అన్నారు.మీరు దీంతో కంపెనీలు ఎక్కడ తరలి వెళ్తాయనె భయంతో రైతుల పోరాటం వల్లనే ఇక్కడి నుంచి విత్తనపత్తి కంపెనీలు తరలి వెళ్తాయనె భ్రమలను కలిగిస్తున్నారని అన్నారు.ఈ ప్రాంతంలో ఉన్న నాయకులకు కమిషన్ ఇవ్వడం కోసం రైతులను అనేక రకాలుగా మోసం చేస్తూ, రేట్లు తగ్గిస్తామని రైతులను బెదిరింపులకు గురిచేస్తూ కొత్త నాటకానికి తెరలేపారని అన్నారు.ఫౌండేషన్ సీడ్ విత్తనాలను ఒక కంపెనీ పేరుపై ఇచ్చి శాంపిల్ ను తీసేటప్పుడు ఏ కంపెనీ పేరు లేని ఒక తెల్లని సంచిలో శాంపిల్ తీసినట్లు ఇస్తున్నారని,దానిపై ఎలాంటి కంపెనీ పేరు,లేబుల్ లేదని దీని వల్ల విత్తనాలను ఫెయిల్ చేసే అవకాశాలు ఎక్కువ శాతం ఉంటుందని,ఈ రకమైన దోపిడీ రైతుల పై పెను భారంగా మారుతుందని తెలిపారు.మీరిచ్చే ఫౌండేషన్ సీడ్లో బెరుకులు కల్తీ విత్తనాలు ఎక్కువ ఉన్నప్పుడు విత్తనాలు ఫెయిలవుతాయి కదా దీనికి మీరు ఎందుకు బాధ్యత వహించడం లేదని ప్రశ్నించారు.సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అధ్యక్షతన నిన్న జరిగిన రైతుల సమావేశంలో ఇలాంటి వాస్తవాలు బయటపడతాయనె అసలైన రైతులను పిలవలేదని కేవలం ఆర్గనైజర్లకు చెందిన వారిని మాత్రమే పిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,జిల్లా కార్యదర్శి లవన్న,గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్,జిల్లా నాయకులు రంగస్వామి,అవనిశ్రీ,భంగి పరుష,మరియు సీడ్ పత్తి రైతులు పాపన్న భీమేష్,నాగన్న,జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.



## వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

**అక్షర వేదం/కోరుట్ల జూన్ 5:** శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ షష్టమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవం పు రస్కరించుకొని వెంకటేశ్వర ఆల యంలో శ్రీ భూనీలా సమేత శ్రీ వేంక టేశ్వర స్వామి వారి కళ్యాణ మహొత్సవం ఘనంగా జరిగింది.ఈ క ళ్యాణ మహొత్సవానికి ముఖ్య అ తిథిగా మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజనమ్మ దం పతులు హాజరైనారు.పట్టణ గ్రామీ ణ ప్రజలు స్వామివారి కళ్యాణానికి హాజరై స్వామివారి దివ్య ఆశీస్సులు పొందారు.అనంతరం అన్న వి తరణ జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మహా జన్ శివకుమార్ ,మంచాల రవీం దర్, కమిటీ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు

## పదోన్నతి ద్వారా పోలీసులకు గుర్తింపుతో పాటు విధులపట్ల ఉత్సాహం: జిల్లా ఎస్పీటి శ్రీనివాస రావు

- ఏ.ఎస్సై నుండీ,ఎస్.ఐగా పదోన్నతి పొందిన అధికారికి అభినందన



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల/జూన్ 05:** జోగులాంబ గద్వాల్ జిల్లా గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తు ఏ.ఎస్సై నుండి ఎస్.ఐ గా పదోన్నతి పొందిన,ఎం.వెంకటేష్ గౌడ్ ను జిల్లా ఎస్పీ.టి.శ్రీనివాస రావు ఐపీఎస్ వారి కార్యాలయంలో,అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,పదోన్నతుల,తోనే పోలీసులకు గుర్తింపు,తో పాటు, వీధుల పట్ల మరింత ఉత్సాహం,వస్తుందని అన్నారు.పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని,పెరిగిన బాధ్యతను క్రమ శిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకాన్ని, గౌరవాన్ని,పెంచే విధంగా కృషి చెయ్యాలని అన్నారు.

## పెద్ద ధన్వాడ రైతులను 40 మంది మీద కేసులు పెట్టి 12 మందిని రిమాండ్కు, తరలించడం అత్యంత దుర్మార్గం,దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

- బి.ఆర్.ఎస్.వి.రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కో,ఆర్డినేటర్ కురువ పల్లయ్య
- ఈ అరాచకానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం కాదా



**అక్షర వేదం/అయిజ/అలంపూర్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి పాలమూరు భూముల పైన పగ ఎందుకు,నీవు పాలమూరు బిడ్డవు కాదా,అప్పుడు లగచర్ల రైతుల మీద ఉరితాళ్లు,మళ్ళీ ఇప్పుడు పెద్ద ధన్వాడ రైతుల పైన ఉరి తాళ్లు,ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటే.ఇది ఇందిరమ్మ రాజ్యం కాదు రాక్షసి రాజ్యం. కార్పొరేట్ కంపెనీ ఈథనల్ ఫ్యాక్టరీ యజమాన్యంతో కుమ్మక్కైన కాంగ్రెస్ సర్కార్,అలంపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఏ.ఐ.సీ.సీ.సెక్రెటరీ సంపత్ కుమార్ యొక్క మౌనం వెనుక మతలబు ఏమిటి,పెద్ద ధన్వాడ ఇథనాల్ ఫ్యాక్టరీ విషయం,లో రైతులు పెద్ద ఎత్తున పోరాటం చేస్తా ఉంటే. కార్పొరేట్ శక్తులు కర్కషంగా రైతులపై గుండాయిజం చేస్తా ఉంటే నోరు మెదకపోవడానికి కారణం ఏమిటి.ఇదే సంపత్ కుమార్ ఆనాడు ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,దగ్గరికి ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక కమిటీని తీసుకుపోయి మేము ఈ కంపెనీ రద్దు చేయిస్తాం.అని ఆరోజు చర్చలు జరిపిన మాట నిజం కాదా మళ్లీ ఈనాడు,ఎందుకు ఫ్యాక్టరీ పనులు మొదలు పెడుతున్నారు మీ ప్రమేయం లేనిదే ఫ్యాక్టరీ పనులు మొదలు పెడతారా, రైతులను పోలీస్ స్టేషన్లో తరలించి భాషవికంగా పోలీస్ వాళ్ళు కొడతా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు నోరు మెదకపోవడం దుర్మార్గం.

## ప్రెస్ క్లబ్ సభ్యులు బొల్లం రాజు పుట్టినరోజు వేడుకలు



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 5:** టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి సభ్యులు బొ ల్లం రాజు పుట్టినరోజు వేడుకలు ప్రె స్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలోఅధ్యక్షుడు బూరం సంజీవ్ ,జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపా ధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా, గౌరవ సలహాదారులు దా సం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీ యుద్దీన్,కార్యవర్గ సభ్యులు పొన గని మహేందర్,కుర్ర రాజేందర్ , యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహె ల్ , హైమద్, ముత్యాల రమేష్ , బాసెట్టి హరీష్ ,విజయసాగర్, స భ్యులు బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్ తది తరులు పాల్గొన్నారు.

## పరిశ్రమ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు రద్దు,చేయాలి

- అఖిలపక్ష పార్టీలు,ప్రజా సంఘాలు



**అక్షర వేదం/రాజోలి/అలంపూర్:** అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ శివారులో ఇథనాల్ పరిశ్రమ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని గద్వాల రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలని 12 గ్రామాల రైతులు గత తొమ్మిది నెలలుగా శాంతియుతంగా వివిధ రూపాలలో ఆందోళనలు చేస్తున్నారని,అన్నారు జనవరి నెలలో రైతుల నిరాహార దీక్షలు చేస్తున్న సందర్భంగా ప్రభుత్వం తరపున మాజీ శాసన సభ్యులు సంపత్ కుమార్ పరిశ్రమను రద్దు చేస్తామని రైతులకు హామీ కూడా ఇచ్చారని అన్నారు.కానీ రైతుకు వ్యవసాయ పనులలో నిమగ్నమై ఉండగా అర్ధరాత్రి కంపెనీ యాజమాన్యం జెసిబిలు,కంటైనర్ల,సహాయంతో కూలీలను తీసుకువచ్చి ఏకపక్షంగా నిర్మాణానికి పనులు చేపట్టారని విమర్శించారు.20మందికి పైగా బౌన్సర్లను ప్రైవేటు వ్యక్తులను తీసుకొచ్చి నియంతృత్వంతో పరిశ్రమ పనులను వేగవంతం చేస్తున్నారని,విమర్శించారు. శాంతియుతంగా నిరసన చేపట్టాడానికి వచ్చిన రైతులపై భౌతిక దాడులకు పాల్పడుతూ అసభ్య పదా జాలంతో దూషించారని విమర్శించారు. రైతులపై దాడులు చేయడమే కాకుండా అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపారని అఖిలపక్ష సామాజిక ప్రజా సంఘాల రాజకీయ పార్టీల నాయకులని బలవంతంగా నిర్బంధంలోకి తీసుకున్నారని విమర్శించారు. కావున ప్రజా భిప్రాయానికి విరుద్ధమైన ఇథనాల్ పరిశ్రమ నిర్మాణా అనుమతులు రద్దు చేసి రైతులపై దాడులకు పాల్పడ్డ కంపెనీ యాజమాన్యంపై కేసు నమోదు చేసి రైతుల,పై అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిల పక్ష పార్టీల నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు, వెంకటస్వామి, కుర్వపల్లయ్య వాల్మీకి సింగరాజు,మద్దిలేటి, సుభాన్,టవర్ మబ్బుల్, ఆంజనేయులు,జమ్మి చెడు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు, జోగులాంబ గద్వాల జిల్లా రాజకీయ సామాజిక ప్రజా సంఘాలు.

## శంకుస్థాపన చేసి కొబ్బరికాయలు కొట్టుడు పనులు గాలకి వదిలేసుడు

- భీమారం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్



**అక్షర వేదం/భీమారం మే 05:** మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలోని గురువారం రోజున బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కలగూర రాజకుమార్ ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ కాగ్రెస్ ప్రభుత్వం ఎర్పడి18 నెలలు గడుస్తుంది ఏవోక్కా పని మొదలు పెట్టలేదు. ప్రజా పాలన కాదిది ప్రజలను వంచించే ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తూ ప్రజా పాలన అనడం సిగ్గుచేటు.ప్రజా వ్యతిరేక కార్యక్రమాలతో ప్రజల్లో వ్యతిరేకత మూటగట్టుకుంటున్నాని వెల్లడిచారు..ప్రతిపక్ష పార్టీగా ప్రశ్నిస్తే ప్రత్యక్ష దాడులకు దిగడం సమంజసం కాదని కాంగ్రెస్ నేతలకు హితవు.రాజకీయంలో హుందాతనం ముఖ్యం... రెచ్చగొట్టే వ్యవహారం కాదు.హామీలను మర్చిపోయి ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారు.ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తూ ప్రజా పాలన యెట్లా అంటరు. లేదర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి 45 వేల ఉద్యోగాలు ఇస్తామని యువతల్లో ఆశసూపి ఓట్లు దండు కున్నారు. నర్సింగాపూర్ ఊర చెరువు మత్తడి నిర్మాణాలు చేస్తామని ఏప్రిల్ నెలలో స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మండల నాయకులు కొబ్బరికాయలు కొట్టి అప్పుడే పూర్తయినట్లు రైతులను భ్రమల్లో ముంచేశారు. బూరుగుపల్లి నుండి దాంపూర్ వరకు రోడ్లశంకుస్థాపనకు కొబ్బరికాయలు కొట్టారు . ఇలా మండల కేంద్రంలో శంకుస్థాపనలకు కొబ్బరికాయలు కుట్టడం తప్ప కొంచెం కూడా పని ముందుకు పోయింది లేదు,.హామీలు అమలు చేయకుండా.. నిరంకుశ నియంతృత పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఆత్కూరి రాము, మాజీ సర్పంచ్ దాసరి మధుమయ్య, లాజరు, మణిదీప్, చిప్ప పురుషోత్తం, వడ్లకొండ పవన్ కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా మాసుల ప్రవీణ్



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 5:** టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి గౌరవ అధ్యక్షు లుగా మాసుల ప్రవీణ్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు తెలిపారు.అధ్యక్షుడు బూ రం సంజీవ్ ,జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ,ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా,గౌరవ సలహాదారులు దా సం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జా యింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, ఆ ర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేంద ర్,కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్,ముత్యాల ర మేష్ ,బాసెట్టి హరీష్ , విజయ సాగర్, సభ్యులు బొల్లం రాజు, ఆది ల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**అక్షర వేదం/వనపర్తి:**హైదరాబాద్ నార్సింగ్ శుభం క్లాసిక్ కాన్వెంక్షన్ హాల్లో ప్రభాకర్ రెడ్డి కూతురువివాహానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై లహరి, ప్రకాష్ లకు శుభాకాంక్షలు తెలిపారు. అక్షింతలు వేసి పిల్లాపాపలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలు అందజేసిన జువ్వాడి కృష్ణారావు



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 5:** మెటు పల్లి పట్టణంలోని 6,7 వ వార్డు ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారు లకు 5 లక్షల రూపాయల ప్రొసీ డింగ్ కాపీలను కాంగ్రెస్ పార్టీ సీ నియర్ నాయకులు జువ్వాడి కృ ష్ణారావు మెట్ పల్లి పట్టణ అధ్య క్షులు జెట్టి లింగం మరియు 6,7వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహేం దర్, దేవులపల్లి శంకర్,అబ్దుల్ జాకీర్, మెట్ పల్లి 10వ వార్డు కాం గ్రెస్ పార్టీ ఇంచార్జ్ జాజాల రాజ్ గోపాల్ ,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మ న్ వెంకట్ రెడ్డి,ఎల్లేశ్వర్, మహి పాల్ ,రాజేష్, అల్తాఫ్, మున్సిపాల్ అధికారులు ఆర్ఐ అక్షయ్, రాజేం ధర్,సుజాత, లక్ష్మి, వార్డు సభ్యు లు మరియు తదితరులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమా న్ని విజయవంతం చేసినారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లెల చిన్నారెడ్డి

**అక్షర వేదం/వనపర్తి:** హైదరాబాద్ బండ్లగూడ కేకే కన్వెన్షన్ హాల్లో చిట్యాల రాజుకూతురు వివాహానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అక్షింతలు వేసి పిల్లాపాపలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో బంధుమిత్రులు పాల్గొన్నారు.



## క్షయ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్**





**అక్షర వేదం/మెట్ పల్లి 05:** క్షయ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు. మెట్ పల్లి పట్టణంలో గురువారం టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా క్షయ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, జ్వరం తదితర లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.. ప్రతి ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధికి ఉచితంగా మందులు అందజేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ వాణి, డిపి పిఎంహారీష్, ఎస్ టి ఎస్ ఆంజనేయులు, హెల్త్ అసిస్టెంట్ జగన్, ల్యాబ్ టెక్నీషియన్ రంజిత్ ఏఎన్ ఎంలు,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అనాథ ఆశ్రమానికి బియ్యం వితరణ



**అక్షరవేదం, గోదావరిఖని: జూన్05:** గోదావరిఖని ఎన్టీపీసీ కి చెందిన హర్షిత ఎంటర్ ప్రైజెస్ ప్రముఖ వ్యాపారవేత్త తిరకాల మల్లేష్ గౌడ్ 4వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు గురువారం స్థానిక విఠల్ నగర్ లోని అమ్మపరివార్ అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అనాధ పిల్లలకు నెల వారి బియ్యం, సరుకులు అందజేసి అనంతరం వారికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ గౌడ్ భార్య తిరకాల రాజేశ్వరి, కూతుర్లు హర్షిత, హారిక, బంధువులు మొగిలిపాక శ్రీనివాస్ గౌడ్, ఆశ్రమ నిర్వాహకులు నాగరాజు, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు



**అక్షర వేదం/కాటారం, మే 5:** ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా నుండి కంటి పొరల సమస్యతో బాధపడే, 50 మంది వృద్ధులను కంటి ఆపరేషన్ కొరకు ప్రత్యేక బస్సు ఏర్పాటుచేసి వారిని కరీంనగర్ లోని చెల్మడా ఆనందరావు ఆసుపత్రికి తీసుకు వెళ్లడం జరిగింది.

## నూతన పెళ్లి దంపతులను ఆశీర్వాదం

**అక్షర వేదం/మహ ముత్తారం, జూన్ 5:** నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఈరోజు మహా ముత్తారం మండలంలో వివాహ వేడుకల్లో పాల్గొని గావిడి కమల కీ శే వెంకయ్య గారికి కూతురు చిఎఎ రవళి అరవిందులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలంగాణ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి



**అక్షర వేదం/మంథని:జూన్ 5:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దాదాపు 50 వేల మందికి పైగా ఉన్న న్యాయవాదులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ గురువారం రోజున రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కి లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ న్యాయవాదుల బృందం వినతి పత్రం అందజేశారు.గురువారం సాయంత్రం జరగనున్న తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో తమ సమస్యలను ప్రస్తావించాలని కోరడం జరిగింది.ఈ మేరకు 50 వేల మంది పైగా న్యాయవాదులవారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో పేర్కొన్న 10 లక్షల వరకు హెల్త్ కార్డులు వెంటనే పునరుద్ధరణ చేయాలని కోరారు. న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న హైకోర్టు ప్రాంగణంలో దివ్యాంగులైన న్యాయవాదులకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని,దివ్యాంగుల చట్టం 2016 మేరకు హైకోర్టు ప్రాంగణంలో తగు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వివిధ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతిపత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ జాతీయ ప్రధానకార్యదర్శి పొన్నం రవీందర్,తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇనుముల సత్యనారాయణ,రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆలె నర్సింహా,హైకోర్టు సీనియర్ న్యాయవాదులు ఆంటోనీ రెడ్డి, కుమార స్వామి తదితరులుపాల్గొన్నారు..

## తెలంగాణ వ్యవసాయ, వృత్తిదారుల,యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

- అయిజ మండల తహసిల్దార్‌కి ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం



**అక్షర వేదం/అయిజ/అలంపూర్:** మె, మొండములు, కూలీలు ఇవ్వడం జరిగింది.జి.నరసింహులు జిల్లా ప్రధాన కార్యదర్శి టీ.వి.వి.యు.ఈ విధంగా మాట్లాడడం జరిగింది.నేడు ప్రపంచ పర్యావరణానికి హాని కలిగించే స్థానిక సంస్థలు మరియు అంతర్జాతీయ జాతీయ స్థాయిలో బిజినెస్ సంస్థలు ప్లాస్టిక్,కవర్లు ప్లాస్టిక్,వస్తువులు వాడటం వలన విపరీతమైన కలుషితము ఏర్పడి జీవరాశుల మరణానికి దారి తీస్తుంది. అందువలన ప్లాస్టిక్ కవర్లు కార్య కలాపాలకు వ్యతిరేకంగా అనేక మంది కూలీలు తమ గళాలము ఇవ్వడం జరిగింది.చెట్లు నరక రాదు,చెట్లను పెంచాలి, అప్పుడే స్వచ్ఛమైన ఆక్సిజన్ జీవరాశులకు మానవులకు అందుతుంది. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వేల,కొద్ది మొక్కలు నాటుతున్నారు,కానీ మొక్కలు ఎదగడం,లేదు ఆ మొక్కలను పర్యవేక్షణ లోపం వలన మొక్కలు చనిపోవడం పశువులు మేకలు మొక్కలను పాడు చేయడం జరుగుతుంది.అందువలన ప్రభుత్వ ధనమును వృథా చేయడం జరుగుతుంది.ఇలాంటిది జరగకుండా మొక్కలు నాటి మొక్కలకు రక్షణ కవచలు మరియు ఊతకారాలు,వేసవి కాలములో ట్యాంకర్,తో నీళ్ళు పోయడం చేయాలి.ఇలా చేయకుండా మొక్కలు పెట్టిందే గాని,నీరు,ఊతకార రక్షణ కవచాలు కట్టలేక పోవడం వలన వేల మొక్కలు చనిపోతాయి.వాతావరణ మార్పు ప్రజల జీవితాలను మరియు ఆరోగ్యాన్ని వివిధ మార్గాల్లో ప్రభావితం చేస్తుంది.సురక్షితమైన తాగునీరు, స్వచ్ఛమైన గాలి,పోషకాలతో కూడిన ఆహార సరఫరా మరియు నివసించడానికి సురక్షితమైన స్థలం అన్నీ ప్రమాదంలో ఉన్నాయి. పాల్గొన్నవారు.కూలీలు జమ్మలమ్మ, మంజల నరసింహులు, ఏ.తిప్పయ్య శివరాజు,సుజాని,ప్రశాంతి, మంజర్ల మల్లమ్మ,తదితరులు పాల్గొనడం జరిగింది.

## గంజాయి డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

- గంజాయికి అడ్డాగా మారిన మంచిర్యాల జిల్లా
- యువతను మత్తుకు బానిస చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు
- రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను అమలు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి
- ఆనగంటి వెంకటేష్ డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**అక్షర వేదం/మంచిర్యాల 05:** రాష్ట్ర ప్రభుత్వం గంజాయి,డ్రగ్స్ ను నిర్మూలించి విద్యార్థుల యువత ప్రాణాలను కాపాడాలని, గంజాయి డ్రగ్స్ ను అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం రోజున భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) మంచిర్యాల జిల్లా కమిటి సమావేశం జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.హాజరైన డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ అనేకమంది విద్యార్థులు యువత గంజాయికి డ్రగ్స్ కు బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని ఉన్నత చదువులకు ఉద్యోగాలకు దూరమై కుటుంబాలకు భారమవుతున్నారని అన్నారు. దేశ భవిష్యత్, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉంది




## అక్రమ కేసులతో అరెస్ట్ చేసి జైలుకు పంపిన రాజోలి మండల రైతులను వెంటనే విడుదల చేయాలి: బి.ఆర్.ఎస్.యూత్ వింగ్.




**అక్షర వేదం/అయిజ/అలంపూర్:** అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా పెద్ద ధన్వాడ గ్రామ శివారులో,ప్రభుత్వం అనుమతులతో ఆంధ్రా కంపెనీ చేపట్టిన,ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి వ్యతిరేఖంగా శాంతియుతంగా పోరాటం చేసిన రైతులను,ఆంధ్రా గుండాలచే రెచ్చగొట్టి అక్రమ కేసులు,ప్రభుత్వం అండతో పెట్టడం,అప్రజాస్వామికం అని అన్నారు.రామక్రిష్ణ ముదిరాజ్ బి.ఆర్.ఎస్.యూత్ వింగ్ నాయకులు.అయిజ మండల కేంద్రంలో,ఎమ్మెల్సీ,చల్లా వెంకట్రామి రెడ్డి.మరియు స్పోర్ట్స్ అథారిటీ మాజీ ఛైర్మన్,డాక్టర్.ఆంజనేయ గౌడ్,ఆదేశానుసారం,బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో,సంకాపురం రాముడు ఆఫీసు,లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో,బి.ఆర్.ఎస్ యువ నాయకులు,రామకృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ,ఇథనాల్ ఇథైల్ ఆల్కహాల్,ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో నీరు మరియు గాలి,కాలుష్యం ఏర్పడి ప్రజలు అనారోగ్యానికి గురై ప్రాణానికే ప్రమాదం ఉండే అవకాశం ఉంది.ఇలాంటి దీనికి వ్యతిరేకంగా శాంతియుతంగా 12,గ్రామాల రైతులు చేపట్టిన నిరసనను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోక పోవడమే కాకుండ ఏకపక్షంగా, నిరంకుశంగ, ఆంధ్రా కంపెనీకి అనుమతులు ఇస్తూ రైతుల,పైకి గూండాలను,పంపి రెచ్చగొట్టే పరిస్థితి నెలకొల్పారు, రాజోలి మండల 12 గ్రామాల ప్రజలను రైతులను బౌన్సర్లతో గుండాయిజం,చేయడం చాలా ఘోరాతి,ఘోరం,ఇథనాల్ ఫ్యాక్టరీని కచ్చితంగా విరమించుకోవాలి. లేదంటే,12 గ్రామాల ప్రజలు రైతులు,పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం.కార్పోరేట్ శక్తులు కర్కషంగా రైతులపై గుండాయిజం చేస్తా ఉంటే నోరు మెదపక పోవడానికి కారణం ఏమిటి,ఇదే సంపత్ కుమార్ ఆనాడు ఐటీ శాఖ,మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దగ్గర,కు ఈతనల్ ఫ్యాక్టరీ వ్యతిరేకత కమిటీని తీసుకుపోయి,మేము ఈ కంపెనీని రద్దు చేయిస్తామని ఆరోజు చర్చలు జరిపిన మాట నిజం కాదా,మళ్లీ ఈనాడు ఎందుకు ఫ్యాక్టరీ పనులు మొదలు పెడుతున్నారు.మీ ప్రమేయం లేనిదే ఫ్యాక్టరీ పనులు మొదలు పెడతారా అని, బి.ఆర్.ఎస్.యూత్ వింగ్ నాయకులు మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో, రామకృష్ణ ముదిరాజ్,బోయ సత్యం, మల్లికార్జున్,వీరేష్,తదితరులు పాల్గొనడం జరిగింది.

## వెల్ఫేర్ ఫండ్ నిబంధనలు సవరించాలని వినతిపత్రం అందజేత



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 5:** రాష్టవ్యాప్తంగా న్యాయవాదులకు ప్రస్తుతం బార్ కౌన్సిల్ అమలు చేస్తున్న వెల్ఫేర్ ఫండ్ నిబందనలు సవరించాలని బార్ కౌన్సిల్ చైర్మన్ నర్సింహా రెడ్డి కి మరియు సెక్రటరికి మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి ఒక వినతి పత్రం అందించారు. గురు వారం హైదరాబాద్ లో జరిగిన రా ష్ట్ర బార్ అసోసియేషన్ అధ్యక్షుల సమావేశంలో మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,న్యాయవాదులు చె ల్లించే వెల్ఫేర్ టికెట్ ధరని అమాం తం పెంచిన సందర్భంగా న్యాయ వాదులకు అందించే ప్రయోజనా ల్ని కూడా అదే నిష్పత్తి లో పెంచా లని అన్నారు. ప్రస్తుతం న్యాయవా దులకు లభిస్తున్న మెడికల్ ఎయి డ్ ను రూపాయలు 5 లక్షలకు, డె త్ బెనిఫిట్స్ ను రూపాయలు 25 లక్షలకు పెంచాలని పేర్కొన్నారు . అలాగే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ని వీలయినంత తొందరగా అమలు చేయాలని, సెక్షన్ 35 బియన్నేస్ (41 సిఆర్పీసి ) ని వెంటనే రద్దు చేయడానికి చర్యలు తీసుకోవాల ని డిమాండ్ చేసినట్టు ఆయన చె ప్పారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు




**అక్షర వేదం/కోరుట్ల జూన్ 5:** పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలు అందరి పైన ఉందని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు అన్నారు. జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్బంగా మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, రో జు రోజుకి మారుతున్న జీవన విధానాలు, యాంత్రికరణ వలన పర్యావరణం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేసారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా అలవాటు చేసుకోవాలని అన్నారు. భవిష్య త్తు తరాల్ని దృష్టిలో పెట్టుకుని మనం అందరం ప్రకృతిని మరియు పర్యావరణాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ మరియు జిల్లా అటవీ అధికారి యం.రవి ప్రసాద్ ప్రకృతిని,పర్యావరణాన్ని కాపాడుకోవడానికి పలు సూచనలు చేసారు. అంతకుముందు అ టవీ అధికారులు ఏర్పాటు చేసిన మొక్కల్ని సీనియర్ మరియు జూనియర్ సివిల్ జడ్జిలు, న్యాయవా దులు నాటారు.బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యద ర్శి పసునూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజెల్లి రామ్ దాస్, అడి షనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, లోక్ అదాలత్ మెంబ ర్లు వద్దేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్,న్యాయవాదులు మన్నె గంగా ధర్, గురిజెల గోపి, రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్సయ్య, కుమరం శ్రీనివాస్, కోట గిరి వెంకటస్వామి, ఏలేటి రామ్ రె డ్డి,గడ్డం శంకర్ రెడ్డి, పోలకొండ ద యాకర్ వర్మ, కాజీపేట స్రవంతి, ఆకుల మానస, అటవీ అధికారు లు అరుణ్ కుమార్, సురేష్ కుమార్, చైతన్య శ్రీ, ప్రదీప్, సాయిరాం, సత్తర్, మధు తదితరులు ఉన్నా రు.

అక్షర వేదం

శుక్రవారం 06 జూన్ 2025

## భూసమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి: డిప్యూటీ తహసిల్దార్ ఝాన్సీ రాణి

● రైతుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది



**అక్షర వేదం/మల్దకల్ ప్రతినిది , జూన్ 5:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బురదీపాడు మరియు తాటికుంట గ్రామంలో గురువారం జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో మల్దకల్ డిప్యూటీ తహసిల్దార్ ఝాన్సీ రాణి మరియు సీనియర్ అసిస్టెంట్ కరీం మరియు రెవెన్యూ అదికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె గ్రామస్తులూ, రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి భూసంబంధిత సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ మాట్లాడుతూ, “రైతులకు వారి భూములపై సంపూర్ణ హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలు చేస్తోంది” అని స్పష్టం చేశారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను రైతులకు వివరించి, వారు ఎదుర్కొంటున్న సందేహాలను నివృత్తి చేశారు.ఇప్పటికే మండలంలోని బురదీపాడు మరియు తాటికుంట గ్రామాల్లో పైలెట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ఈ నెల 3 నుంచి 20వ తేదీ వరకు సదస్సులు జరపడానికి ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. ప్రతి రోజు మండలంలో రెండు గ్రామాల్లో ఈ సదస్సులు నిర్వహించనున్నట్లు వివరించారు.

## పుణ్యక్షేత్రాలకు, విహార యాత్రలకు ప్రత్యేక బస్సులు




**అక్షర వేదం/భూపాలపల్లి, జూన్ 5 :** ఆర్టిసి టూర్ ప్యాకేజీలను వినియోగించుకోవాలి: డి ఎమ్/బి హెచ్ పి ఎల్ పుణ్యక్షేత్రాల దర్శనం కోసం ఆర్టిసి టూర్ ప్యాకేజీలను ప్రజలు వినియోగించుకోవాలని భూపాలపల్లి డిపో మేనేజర్ ఇందు కోరారు. గురువారము రోజున భూపాలపల్లి ఆర్టీసి డిపోలో ఆమె విలేకరులతో మాట్లాడారు.టూర్ 1 : ఒక్క రోజులో భూపాలపల్లి నుండి కొమురవెల్లి, కొండ పోచమ్మ వేములవాడ, కొండా గట్టు, ధర్మపురి సందర్శించి రాత్రి – భూపాలపల్లికి ఎక్స్ ప్రెస్ బస్సు చేరుకుంటుందని, ఒక్కొక్కరికి రానూ– ఫోను చార్జీలు :–680/–టూర్ 2 :– ఒక్క రోజులో భూపాలపల్లి నుండి భద్రచలం, పర్ణశాల , మల్లూరు దేవాలయాలను సందర్శించి రాత్రి భూపాలపల్లికి ఎక్స్ ప్రెస్ బస్సు చేరుకుంటుందని. ఒక్కొక్కరికి రానూ ఫోను చార్జీలు: 700టూర్ 3 : ఒక్క రోజులో భూపాలపల్లి నుంచి నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ సందర్శించి రాత్రి భూపాలపల్లికి ఎక్స్ ప్రెస్ బస్సు చేరుకుంటుదని. ఒక్కొక్కరికి రానూ ఫోను చార్జీలు: 770/–టూరు 4 : రెండు రోజులలో భూపాలపల్లి నుండి బీజపల్లి ఆంజనేయ స్వామి ఆలయం ఆలంపూర్ జోగులాలు దేవాలయాలను సందర్శించి మరుసటి రోజు రాత్రి భూపాలపల్లికి సూపర్ లగ్జరీ చేరుకుంటుదని ఒక్కొక్కరికి రానూ పోనూ చార్జీలు: 1700/–టూర్ 5 : రెండు రోజులలో భూపాలపల్లి నుండి విజయవాడ కనక దుర్గా అమ్మవారి దేవాలయం, అన్నవరం శ్రీసత్యనారాయణ స్వామి సందర్శించుకొని మరుసటి రోజ రాత్రి భూపాలపల్లి కి సూపర్ లక్సరీ చేరుకుంటుదని ఒక్కొక్కరికి రానూ పోనూ చార్జీలు : 2150/–ఇలా ఐదు రూట్లలో పుణ్యక్షేత్రాలు బస్సులు నడపాలని నిర్ణయించాముని, ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని ఆమె కోరారు.పూర్తి సమాచారం కోసం :– 9959226707, 9701967519, 9849425319, 9908336391

## రోడ్డు ప్రమాదంలో మరణించిన విద్యార్థినుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే సతీమణి



**అక్షర వేదం/గద్వాల ప్రతినిది , జూన్ 5:** గత నెలలో జరిగిన రోడ్డుప్రమాదంలో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన నర్సింగ్ విద్యార్థినులు మహేశ్వరి, మనీషా కుటుంబాలకు రాష్ట్ర శాసనసభ సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ రోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో:నారాయణపేట జిల్లా గౌనింగంపల్లి గ్రామానికి చెందిన మహేశ్వరి తండ్రి పేరు మారెప్ప తరఫున ఆమె అన్న జీ. రమేష్‌కు వనపర్తి జిల్లా రాయినిపల్లి గ్రామానికి చెందిన మనీషా తండ్రి పేరు కె. రాజుకు ప్రత్యేకంగా 50,000 చొప్పున నగదు సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శ్రీమతి బండ్ల జ్యోతి మాట్లాడుతూ:విద్యార్థినుల మరణం బాధాకరం. వారి కుటుంబాలకు ఇది తీరని లోటు. మేము వారి పట్ల మానవతా దృష్టితో నిలిచే ప్రయత్నం చేస్తున్నాం. నాకు విద్యార్థులతో ప్రగాఢ అనుబంధం ఉంది. నా వంతుగా ఎల్లప్పుడూ అండగా ఉంటాం. వారి ఆత్మలు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాం.ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ నాయుడు, సుధాకర్, ప్రభాకర్ గౌడ్, చంద్రశేఖర్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు

## భూ భారతి రెవెన్యూ సదస్సులు భూ సమస్యల ఫిర్యాదులు స్వీకరణ



**అక్షర వేదం/ఘనపురం, జూన్ 5 :** మండలం చెల్పూర్ గ్రామంలో జరిగిన భూ భారతి రెవెన్యూ సదస్సులో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రెవెన్యూ సమస్యలపై చర్చించడంతో పాటు, ప్రజల ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం నగరంపల్లి గ్రామంలో 32 మంది. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ నగరంపల్లిలో మొత్తం 400 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఆశ్రయంతో కూడిన ఇంటిని అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీ నుండి 20వ తేది వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ భూమికి సంబంధించిన సమస్యలపై దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. ప్రతి దరఖాస్తు లెక్క పక్కాగా ఉండేలా రిజిస్టర్ లో నమోదులు చేయాలన్నారు. ఇల్లు లేని నిరుపేదలను పూరెస్ట్ ఆఫ్ ది పూర్ లబ్దిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మాణం చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఘనపురం తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, పిఏసిఎస్ చైర్మన్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## సర్కార్ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి



**అక్షర వేదం/భూపాలపల్లి, జూన్ 5 :** విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో జూన్ 6 నుండి 19వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంపై విద్యా, సంక్షేమ శాఖలు, డిఆర్డీఓ, పంచాయతి, కార్మిక, మున్సిపల్, మెప్మా తదితర శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో “బడిబాట” కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణకు 6 నుండి 19వ తేదీ వరకు తయారు చేసిన షెడ్యూల్ ప్రకారం విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించి బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజన సౌకర్యాలు కల్పిస్తున్నామని ఇవన్నీ ప్రజలకు తెలియచెప్పి అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ పాఠశాలాలల్లో విద్యార్థుల నమోదులు పెంచాలన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో విద్యకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు.ఈ సంవత్సరం జిల్లాలో మొత్తం 450 పాఠశాలలు ఉండగా, అందులో 34 పాఠశాలల్లో విద్యార్థులు నమోదు కాలేదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ద్వారా విద్యా బోధన జరుగుతుందని ప్రజల్లో అవగాహన కల్పించాలని వివరించారు.

ప్రధాన కార్యక్రమాలు:గ్రామసభలు నిర్భహించి, ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంపై పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపాలని, బడి ఈడు పిల్లల వివరాలు సేకరించి గ్రామ విద్యా రిజిస్టర్ లో నమోదులు చేయాలన్నారు.డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని తెలిపారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించి భవిత కేంద్రాలలో చేర్పించాలని సూచించారు. పాఠశాల నిర్వహణ కమిటీలు, గ్రామ సమాఖ్యలు, గ్రామ పెద్దలు తదితరులతో సమావేశం నిర్వహించి బడి బయటి పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని తెలిపారు. సామూహిక అక్షర అబ్యాసం కార్యక్రమా లు నిర్వహించాలన్నారు. ప్రజా ప్రతినిధులు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు. బాలసభలు నిర్వహించాలని తెలిపారు. పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్య యొక్క ప్రాధాన్యత ను వివరించాలన్నారు. శాస్త్ర ప్రదర్శనలు, డ్రాయింగ్, కథల పోటీలుతో పాటు విద్యార్థులు కమ్యూనిటి సభ్యులు ప్లే కార్డ్స్, స్లొగన్స్ తో ప్రదర్శన చేయాలని తెలిపారు. విద్యార్థులకు ఐ కెన్ రీడ్ లేదా ఐ కెన్ కౌంట్ వంటి గుర్తింపు బ్యాడ్జ్ ఇవ్వాలన్నారు.విద్య, బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించి, పాఠశాలల్లో నమోదు చేయాలని తెలిపారు. విద్యార్థుల హాజరు రిజిష్టర్ పక్కాగా నిర్వహించాలని తెలిపారు. నూరి5 శాతం నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలకార్మికులు లేకుండా చూడాలని అన్నారు. సభ్యులు ప్రత బాలికలకు.కల్పిస్తున్న స్పెషల్ డిఫెన్సె కార్యక్రమాలు, బాలికల రక్షణకు కల్పిస్తున్న హక్కులు, చట్టాలు తెలియ చేయాలని తెలిపారు. బడిబాటలో నమోదు అయిన విద్యార్థులు వివరాలు ప్రతి రోజు ఆన్లైన్ చేసేందుకు మండల, జిల్లా స్థాయిలో ఇంచార్జ లను నియమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవి రాజేందర్, డిఆర్డీఓ బాల కృష్ణ, ఎస్సి, ఎస్టీ సంక్షేమ అధికారులు సునీత, రాజరత్నం, వైద్యశాఖ అధికారి డా మధు సూదన్, కార్మిక శాఖ అధికారి వినోదా, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మెప్మా పిడి రాజేశ్వరి, మండల విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.




## పర్యావరణ పరిరక్షనే మానవ మనుగడకు సోపానం

### - ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్

**అక్షర వేదం/భూపాలపల్లి, జూన్ 5 :**పర్యావరణంతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని, పర్యావరణాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం మొక్కలు నాటారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న, జడ్జి మాట్లాడుతూ కాలుష్య కారకాలైన పరిశ్రమల వ్యర్థాలు, ట్రాన్స్పోర్టేషన్ మరియు అడవుల నరికివేతపై దృష్టి సారించాలన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలన్నారు. సాలిడ్ వేస్ట్ మానేజ్మెంట్ సరిగా చేయాలన్నారు. అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు , స్పెషల్ పి.పి విష్ణువర్ధన్ రావు , అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇందారపు శివకుమార్ , లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ కంప అక్షయ,జి. ప్రియాంక, న్యాయవాదులు మంగళపల్లి రాజ్ కుమార్, సంగేమ్ రవీందర్ , రజినీకాంత్ , భూపాలపల్లి ఎస్. ఐ. రమేష్ , కోర్టు సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి భాద్యత:అదనపు కలెక్టర్




**అక్షర వేదం/రామగుండం:** పర్యావరణ పరిరక్షణ మనందరి భాద్యత అని అదనపు కలెక్టర్, కమిషనర్ (ఎఫ్ఎసి) జె. అరుణ శ్రీ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం కాలుష్య నియంత్రణ మండలి నేతృత్వంలో రామగుండం నగర పాలక సంస్థ, సింగరేణి కాలరీస్ కంపనీ, ఎన్టిపిసి, అల్ట్రా టెక్ సిమెంట్ కంపనీ , జిపిపిపిపిజి స్వచ్ఛంద సంస్థ లతో కలసి సంయుక్తంగా నిర్వహించిన ర్యాలీ లో ముఖ్య అతిథిగా కమిషనర్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ.. పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ వాడకూడదని అన్నారు. చెట్లను పెంచాలని, పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా కాలుష్యాన్ని నివారించే చర్యలు చేపట్టాలని అన్నారు. కాగా గోదావరిఖని ప్రదాన చౌరస్తా నుండి కోదండ రామాలయం వరకు భారీ గా ర్యాలీ నిర్వహించి అనంతరం మానవ హారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా బట్ట తో చేసిన పర్యావరణ హిత సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బిక్షపతి, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, సింగరేణి అధికారి డెనిల్ కుమార్, ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారి వి . శుక్లా , ఎన్ టి పి సి అధికారి కె వి రావు , అల్ట్రా టెక్ సిమెంట్ జి ఎం ఎస్ రెడ్డి , కాలుష్య నియంత్రణ మండలి అధికారులు వీరేష్ , కనక జ్యోతి , రామగుండం నగర పాలక సంస్థ అధికారులు కుమార స్వామి , శంకర్ రావు , మెప్మా టి ఎం సి రజనీ , సి ఓ లు , ఆర్ పి లు , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## సంస్థాగత నిర్మాణాలను బలపరుచుదం

**అక్షర వేదం/కామారెడ్డి, జూన్ 5:** సంస్థాగత నిర్మాణాలను మరింత బలోపేతం చేద్దాం, ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం జూలై 7 న గ్రామాలు, మండలాలలో ఘనంగా జరుపుదాం. కామారెడ్డి జిల్లా సమావేశంలో జిల్లా పర్యవేక్షకులు,మంథని సామ్యేల్ మాదిగ అన్నారు.



# వార్డుల విభజనకు హర్షం వ్యక్తం చేసిన జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు

**అక్షర వేదం/జగిత్యాల జూన్ 5:** గురువారం రోజున జగిత్యాల జిల్లా కలెక్టర్ గారికి మెమోరాండం సమ ర్పించిన జగిత్యాల జిల్లా బిసి సం క్షేమ సంఘం నాయకులు. జ గిత్యాల జిల్లా కేంద్రంలో బిసి సం క్షేమ సంఘం నాయకులు జగి త్యాల జిల్లా కలెక్టర్ కి మెమో రాండం సమర్పించిన తరువాత రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ మాట్లాడుతూ జగి త్యాల పట్టణంలో 50 వార్డులుగా విభజించి కొత్త అమెండ్మెంట్స్ ఆ ర్డినెన్స్ ప్రకారం 50 వార్డులుగా వి భజించినందుకు హర్షం వ్యక్తం చే శారు.అయితే ఈ 50 వార్డులలో చనిపోయిన వారిని, స్థానికంగా లేని వారిని, రెండు చోట్ల ఓట్లు ఉన్న వారిని క్షేత్రస్థాయిలో అధి కారులతో సర్వేలు చేయించిన త ర్వాత తుది ఓటర్ లిస్ట్ లను త యారు చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో కూడా ఎన్నోసార్లు అధి కారులకు విజ్ఞప్తి చేసినా పెడచెవిన పెట్టినారు. కావున ఈసారైనా క్షేత్ర స్థాయిలో సర్వేలు చేపట్టి స్థానికం గా నివాసం ఉంటున్న వారిని మా త్రమే



ఓటర్ లిస్టులో పేర్లను ఉంచ వలసిందిగా విజ్ఞప్తి చేశారు. గతం లో ఉద్యోగరీత్యా బదిలీ అయిన వారి పేర్లను,గతంలో కిరాయి ఇం డ్లలో కిరాయికి ఉన్న వాళ్ళ పేర్లను తొలగించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వ పథకాలు అందరికీ అందించా లనే ఉద్దేశంతో ఈ సందర్భంగా విన్నవించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ, బి.సి యువజన సం ఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగా ధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాం చందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొం డ రోజా (న్యాయవాది), బిసి సంక్షే మ సంఘం పట్టణ అధ్యక్షుడు రా పర్తి రవి, బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, జిల్లా కార్యనిర్వా హక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సం జయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సం ఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియో జకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, మేరు కుల సంఘం అ ధ్యక్షుడు రాపర్తి వినోద్, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

# అందరివాడు మన కోలేటి..!








## ● రామగుండం ముద్దుబిడ్డ కోలేటి దామోదర్ గుప్తా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన అభిమానులు..!

**అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 05:** రామగుండం నియోజకవర్గం ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర తొలి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో వైశ్య సంఘం నాయకులు ఆశ్రమ వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో రామగుండంలోని తబిత ఆశ్రమ పిల్లలకు అన్నదానం చేసి స్వీట్లు పంచారు. అలాగే వీరాభిమాని సీనియర్ నాయకులు పల్లె రమేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని గాంధీ నగర్ లోని ఎండి హెచ్ డబ్ల్యూ ఎస్ బాలల సంరక్షణ కేంద్రంలో అనాధ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... రామగుండానికి చెందిన కోలేటి దామోదర్ గుప్తా చిన్ననాటి నుండి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ రాజకీయంగా అంచలంచలుగా ఎదుగుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో తొలి తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి పలు సంక్షేమ అభివృద్ధి, పోలీసుల కార్యాలయాలు ఆఫీసులో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి విజయవంతంగా తన విధులు నిర్వహించారని, ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపెట్టి పోలీస్ కమిషనర్ కార్యాలయం, పలు పోలీస్ స్టేషన్లో నూతన హంగులతో ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు చేపట్టారని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలువురు వైశ్య సంఘం నాయకులతో పాటు సీనియర్ ప్రజా ప్రతినిధులు నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మొక్కలు నాటిన కమిషనర్ అరుణ శ్రీ

## - ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం కాపాడాల్సిన బాధ్యత అందరూ తీసుకోవాలి..!

**అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 05:** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్, కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో రామగుండం పట్టణ ప్రకృతి వనం, నగర వాటిక ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ.. త్వరలో వన మహొూత్సవం కార్యక్రమంలో భాగంగా పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా ఉన్న స్వశక్తి మహిళలలో ఆసక్తి ఉన్న వారిని అమృత్ మిత్రలుగా నియమించి వారిచే మొక్కలు నాటించి సంరక్షణా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 30మంది స్వశక్తి మహిళలు అమృత్ మిత్రలుగా సేవలందిస్తున్నారని అన్నారు.నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాభాజ్ , అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తేజస్విని , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా సిబ్బంది స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి

**అక్షరవేదం/కాజిపేట్ మే 6:** కాజిపేట్ రైల్వే స్టేషన్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. కాజీపేట్ ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం రైల్వే క్వార్టర్స్ సమీపంలోని రామాలయం గుడి వద్ద బుధవారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు మృతిని వయస్సు దాదాపు 45- 50 సంవత్సరాలు ఉంటాయని ఎత్తు 5.6 కోలముఖం, చామన చాయ రంగు, బార్డర్ గీతల షర్టు, నలుపు రంగు పాయింటు ధరించి ఉన్నాడని మెడలో తెలుపు రంగు చైన్ ధరించి ఉన్నాడని ఎడమ చేతికి గాయమై తెలుపు పట్టి ఉందని ఆనవాళ్లు బట్టి చూస్తే అనారోగ్యంతో మృతి చెందినట్లు భావిస్తున్నామని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఎంజీఎం ఆస్పత్రి లో భద్రపరిచామని ఆచూకీ తెలిపిన వారు కాజిపేట్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని పోలీసులు చెప్పారు.

# బాల పురస్కార్ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

**అక్షరవేదం/మహబూబాబాద్ జిల్లా జూన్ 5:** ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులు 2025 ఎంపికకు దరఖాస్తులు చేసుకునేందుకు జూలై 31వ తేది వరుకు గడువు ఉందని జిల్లా సంక్షేమ అధికారి ధనమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల బాలికలకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. 5 నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలు అర్హులని తెలిపారు.నూతన సృజనాత్మక ఆవిష్కరణలు, పర్యావరణం, సామాజిక సేవ, క్రీడలు, కళలు, సాంస్కృతిక కళలు తదితర వాటిలో ప్రావీణ్యం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వారు https:///awards.gov.in వెబ్ సైట్ నందు గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు..

# పేదింటి ఆడపడుచు పెళ్లికి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాయికల్ శ్రీనివాస్

**అక్షరవేదం/షాద్ నగర్,జూన్ 05:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండల పరిదిలోని రాయికల్ గ్రామ నివాసులు బ్యాగరి అంజయ్య మరియు యాదమ్మల ఏకైక కుమార్తె స్వాతి వివాహానికి 15000/- రూపాయల ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కుమ్మరి శ్రీనివాస్ గ్రామంలోని ప్రజలకు ఎలాంటి బాధ వచ్చిన నేనున్నానని అందరికీ భరోసా ఇచ్చాడు.మంచి మనసున్న వ్యక్తి గ్రామంలోని ప్రజలందరికీ వెన్నంటూ వుంటూ చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి తన వంతు సహాయం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆశన్న గౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి ,సింగిల్ విండో డైరెక్టర్ అంతయ్య, యాదగిరి, చెన్నయ్య, చిన్నయ్య, జగదీష్ పాల్గొన్నారు.



# మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

## ● బోయిలగూడెం,గ్రామంలో మొక్కలు నాటిన అదికారులు



**అక్షర వేదం/గట్టు/గద్వాల:** గద్వాల నియోజకవర్గం,జోగులాంబ గద్వాల జిల్లా,గట్టు మండల,పరిధిలోని బోయిలగూడెం గ్రామంలో,ప్రపంచ పర్యావరణా,దినోత్సవం,సందర్భంగా, అదికారులు,మొక్కలు నాటి మొక్కల,వల్ల కలిగే లాభాలు,నష్టాల గురించి చెప్పడం,జరిగింది.చెట్లు,నీడ ఇవ్వడంతో పాటు ఆక్సిజన్, అందిస్తాయని,చెట్లను పెంచడం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్,లో ఆక్సిజన్ పెట్టుకునే పరిస్థితి వస్తుందని అన్నారు.కాలుష్యాన్ని నియంత్రణ చేసుకోకపోవడం అనేక రకాల వ్యాధులు సంక్రమిస్తున్నాయని చెప్పారు.మనకు అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే,ఇంటికో మొక్కను నాటాలన్నారు.రేపటి తరాన్ని కాపాడాలని,ఇప్పటినుంచి చిన్న పిల్లలను,కూడా,పర్యావరణ అవేర్నెస్, కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చెన్నయ్య,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు,మరియు గ్రామస్తులు పాల్గొనడం,జరిగింది.

# ప్రపంచ అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం

**అక్షరవేదం/యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ 05:** ప్రపంచ అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మన భారత ప్రధాన మంత్రి మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ తమ మాతృమూర్తి పేరుట ఒక మొక్క నాటి దాన్ని పరిరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడుకుందాం. గురువారం రోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ ఈ ప్రోగ్రాంకి మన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రావడం జరిగింది. మన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సీఎన్ రెడ్డి, యాదాద్రి భువనగిరి బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరు అశోక్ గౌడ్, పడమటి జగన్మోహన్ రెడ్డి జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు కార్యకర్తలతో పాల్గొని మన ప్రధాని మోది పిలుపు మేరకు గురువారం రోజు నుండి ఆగస్టు 15 వరకు ప్రతి ఒక్కరు తమ మాతృమూర్తి పేరిట ఒక మొక్క నాటి దాన్ని పరిరక్షించుకునీ పర్యావరణాన్ని కాపాడుకుందాం అని చెప్పడం జరిగింది.



# రేషన్ షాప్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**అక్షర వేదం/ధరూర్/గద్వాల/జూన్ 05:** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం అల్వాల్ పాడు,గ్రామంలో రేషన్ షాప్‌ను,గురువారం జిల్లా కలెక్టర్ బీఎం.సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.షాపులో స్టాక్ నమోదుకు సంబంధించి రిజిస్టర్,ఈ-పాస్ యంత్రం వినియోగం,బయోమెట్రిక్ విధానం, లబ్ధిదారుల సంఖ్య, బియ్యం నిల్వ,బియ్యం తూకం సరిగ్గా ఉందా లేదా,బియ్యం పంపిణీ సమయంలో లబ్ధిదారులకు ఎలా అందిస్తున్నారని,వివరంగా పరిశీలించారు.బియ్యాన్ని స్వయంగా చేతుల్లోకి తీసుకుని నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ రేషన్ షాపుల ద్వారా నిరుపేదలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం,జరుగుతుందని డీలర్లు ఎలాంటి అవకతవకలకు పాల్పకుండా లబ్ధిదార్లకు బియ్యాన్ని పంపిణీ చేయాలని సూచించారు.రేషన్ షాపుల ద్వారా ఆహార భద్రత కార్డు కలిగిన వారికి జూన్,జూలై,ఆగస్టు,మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యం ఒకేసారి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.గ్రామంలో 591,రేషన్ కార్డుల్లో 150 కార్డులకు మూడు నెలల రేషన్ పంపిణీ చేసామని కలెక్టర్,కు డీలర్ తెలిపారు.ప్రతి లబ్ధిదారుడికి బియ్యం,పొందిన తర్వాత ప్రింటెడ్ రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు పంపిణి చేయాలన్నారు.సరుకు పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్,డీలర్ శశికళ,సంబంధిత అధికారులు, తదితరులు,పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ఆదుకోవడం గొప్ప అనుభూతి..!

## ● అత్యవసర పరిస్థితుల్లో 28వ సారి రక్తదానం చేసి ఔరా అనిపించిన సామాజిక సేవకుడు..



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 05:** అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి బాధితుడికి భరోసాగా సామాజిక సేవకుడు బత్తుల సతీష్ నిలిచారు. గురువారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో అత్యవసరంగా రక్తదానం అవసరం ఉండగా సామాజిక సేవకుడు బత్తుల సతీష్ అండగా నేనున్నానంటూ భరోసాగా రక్తదానం చేసి శభాష్ అనిపించుకున్నారు. గత కొన్ని రోజులుగా ఎక్కడ ఎవరికి ఆపద ఉన్న అత్యవసర పరిస్థితుల్లో అండగా నేనున్నానని భరోసాగా నిలిచిన భక్తుల సతీష్ నేడు 28వ సారి రక్తదానం చేసి బాధితులకు భరోసాగా నిలిచారు. జిల్లాలో ఇలాంటివారు సామాజిక సేవలో నిమగ్నవ్వడం, బాధితులకు భరోసాగా నిలవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## అనుష్కను చూస్తూ కిందపడ్డ


# వాహనదారులు

**• వేదం పోస్టర్‌పై నెట్టింట వైరల్**

టాలీవుడ్ గోల్డెన్ లెగ్ అనుష్క గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. మామూలుగా ఒక హీరోయిన్ కెరీర్ మహా అయితే పదేళ్లు ఉంటుంది. గట్టిగా నిలుపుకుంటే మరో 5 ఏళ్లు వేసుకున్న 15 ఏళ్లు. కానీ.. అనుష్క మాత్రం దాదాపు రెండు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో ఉంది. ఉండటమే కాదు.. ఇప్పటికీ అంతే క్రేజ్.సరిగ్గా 2005లో 'సూపర్' సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ- ఇచ్చి.. ఫస్ట్ సినిమాతోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఆ తర్వాత మళ్లీ అనుష్క వెనక్కి తిరిగి చూసుకోలేదు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో హిట్ల మీద హిట్లు- కొడుతూ తిరుగులేని క్రేజ్ సంపాదించుకుంది. అయితే కెరీర్ పీక్స్‌లో ఉండగా పాత్రల విషయంలో హీరోయిన్ లు చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ అనుష్క తన కెరీర్‌లో కొన్ని రిస్కీ పాత్రలు కూడా చేసింది. అందులో ఆమె 'వేదం' చిత్రంలో చేసిన వేశ్య పాత్ర ఒకటి.దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కించిన ఈ సినిమా రిలీజ్ అయి 15 ఏళ్లు పూర్తి చేసుకుంది. దీంతో రీసెంట్ ఈ మూవీ రిలీజ్ టైం లో జరిగిన సంఘటన ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అయితే వేదం సినిమా ప్రమోషన్ కోసం అనుష్క పసుపు చీర కట్టుకొని వెనక్కి తిరిగి చూస్తున్న స్టిల్స్ తెగ వాడేశారు. పలు చోట్ల హోర్డింగ్ కూడా పెట్టారు. అయితే పంజాగుట్ట సర్కిల్ లో కూడా అనుష్క వెనక్కి తిరిగి చూస్తున్న ఫొటోని చాలా పెద్దగా పెట్టారట. అయితే అనుష్కని చూస్తూ వాహనదారులు యాక్సిడెంట్ల బారిన పడడం అప్పట్లో చర్చనీయాంశం అయింది. దాదాపు 40 మైనర్ యాక్సిడెంట్స్ జరగడంతో పోలీసులు ఏఐఃఈ అధికారులతో కలిసి అనుష్క హోర్డింగ్ ని తొలగించారట. ప్రజంట్ ఈ న్యూస్ తెగ వైరల్ అవుతుంది.

# హరిహర వీర మల్లు మరోమారు వాయిదా?

**• విజువల్ ఎఫెక్ట్ పనులు అసంపూర్తితో నిర్ణయం**




ఈ నెల 12న రావాల్సిన 'హరిహర వీర మల్లు' వాయిదా పడినట్టే కనిపిస్తోంది! విజువల్ ఎఫెక్ట్స్ పనులు పూర్తి కాకపోవడంతో మరోమారు సినిమాని వాయిదా వేయాలని నిర్ణయించారు. కొత్త తేదీ ఖరారుపై ప్రస్తుతం చిత్రబృందం కసరత్తులు చేస్తోంది. వచ్చే నెలలో సినిమాని విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. తేదీపై స్పష్టత వచ్చిన వెంటనే చిత్రబృందం అధికారికంగా ప్రకటించనుంది. ఐదేళ్ల కిందట మొదలైన ఈ సినిమా, సుదీర్ఘకాలం సెట్స్‌పైనే ఉంది. ఇటీవలే చిత్రీకరణ పూర్తయింది. 12న విడుదల చేయాలని నిర్ణయించిన చిత్రబృందం, ఆ మేరకు ప్రచార కార్యక్రమాల్ని నిర్వహించింది. అయితే . పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటించిన చిత్రమిది. నిధి అగర్వాల్ కథానాయిక. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకులు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు నిర్మిస్తున్నారు. ఎ.ఎమ్.రత్నం సమర్పకులు. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే కథ ఇది. ఈ చిత్రానికి కీరవాణి స్వరకర్త. పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'ఓజీ' చిత్రీకరణ వడివడిగా సాగుతోంది. ఇటీవలే ముంబయి షెడ్యూల్‌ని పూర్తి చేసుకున్న ఈ చిత్రం గురువారం నుంచి విజయవాడలో చిత్రీకరణ చేసుకోనుంది. ఈ షెడ్యూల్‌తోనే సినిమా పూర్తి కానున్నట్టు సమాచారం. సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని డి.వి.వి.దానయ్య నిర్మిస్తున్నారు. సెప్టెంబరు 25న సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టు ఇటీవలే నిర్మాత అధికారికంగా ప్రకటించారు.

# పళని మురుగన్‌ను దర్శించుకున్న సూర్య



కోలీవుడ్ స్టార్ నటుడు సూర్య పళని మురుగన్ ఆలయాన్ని దర్శించుకున్నాడు. గురువారం ఉదయం పళనికి వెళ్లిన సూర్య, దర్శకుడు వెంకీ అట్లూరి, నిర్మాత నాగవంశీ మురుగన్‌ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకముందు సూర్య రాకతో ఆలయ అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికి దర్శనానంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.రెట్రో సినిమా తర్వాత సూర్య తన తదుపరి చిత్రం వెంకీ అట్లూరితో చేస్తున్న విషయం తెలిసిందే. 'సూర్య 46 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. ఈ సందర్భంగానే సూర్య స్వామివారి ఆశీస్సులు తీసుకోవడానికి ఆలయాన్ని సందర్శించినట్లు తెలుస్తోంది. ఆలయానికి వచ్చిన సూర్య క్లీన్ షేవ్‌లో కనిపించడంతో ఆయన లుక్ వైరల్‌గా మారింది. సూర్య 46 షూటింగ్ జూన్ 9న స్టార్ట్ కాబోతున్నట్లు- సమాచారం. ఈ చిత్రంలో సూర్య సరసన మమితా బైజు కథానాయికగా నటిస్తున్నారు. అంతేకాకుండా, రవీనా టాండన్ మరియు రాధిక కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

# రొటీన్ గ్యాంగ్‌స్టర్ మూవీ థగ్‌లైఫ్



కమల్ హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన నాయకన్ సినిమా దాదాపు 38 ఏళ్ల క్రితం విడుదలై సూపర్ హిట్ అయింది. ఇప్పుడు వీరిద్దరూ కలిసి థగ్ లైఫ్ అనే సినిమాను రూపొందించారు. త్రిష, అభిరామి హీరోయిన్‌లుగా, శింబు, జోజూ జార్జ్ వంటి వారు ఇతర కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమాను స్వయంగా కమల్ హాసన్ తన రాజ్‌కమల్ ఫిల్మ్స్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించా రు. తెలుగులో ఈ సినిమాను నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి విడుదల చేశారు. నాయకన్ కంటే ఇది ఉత్తమ సినిమా అని కమల్ హాసన్ పేర్కొనడంతో అందరి దృష్టి ఈ సినిమాపై పడింది. తన అన్న మాణిక్యం (నాజర్)తో కలిసి రంగరాయ శక్తి రాజు (కమల్ హాసన్) ఢిల్లీలో గ్యాంగ్‌స్టర్‌గా ఒక గ్యాంగ్‌ను నడుపు తూ ఉంటాడు. సదానంద్ (మహేష్ మం జ్రేకర్) గ్యాంగ్‌తో గ్యాంగ్ వార్ నడుస్తూ ఉంటుంది. ఇలాంటి ఒక సందర్భంలో సదానంద్, శక్తి రాజు గ్యాంగ్‌ను పట్టించే ప్రయత్నం చేస్తాడు. అయితే, శక్తి రాజు ఒక చిన్నారిని (శింబు) కవచంగా ఉపయో గించి తప్పిం చుకుంటాడు. ఆ రోజు నుంచి ఆ చిన్నా రి అమర్‌ను సొంత కొడుకులా పెంచుతాడు. అయితే, ఒకసారి జరిగిన దాడిలో శక్తి రాజు అమ ర్‌పై అనుమానం వ్యక్తం చేస్తాడు. అదే సమయంలో, తన తండ్రిని చంపింది శక్తి రాజేనని తెలుసుకున్న అమర్, శక్తి రాజును ఒక లోయలోకి తోసేస్తాడు. చనిపోయాడు అనుకుని తిరిగి వచ్చి అతని సామ్రాజ్యం అంతటినీ తన కంట్రోల్లోకి తెచ్చుకుంటా డు. రెండేళ్ల తర్వాత తిరిగి వచ్చిన శక్తి రాజు మళ్ళీ తిరిగి తన సామ్రాజ్యాన్ని దక్కించుకున్నాడా? తన భార్య లక్ష్మి (అభిరామి), కూతురు మంగా? ఏమయ్యారు? చిన్నప్పుడే తప్పిపోయిన అమర్, చంద్ర మళ్లీ కలిసారా? చివరికి ఏం జరిగింది? అనేది బిగ్ స్క్రీన్ కథ.నిజానికి ఇలాంటి కథలు మనం గతంలో ఎన్నో సినిమాలలో చూశాం. ఇందులో కూడా అలాంటి గ్యాంగ్‌స్టర్ డ్రామాతోనే కథను నడిపించే ప్రయత్నం చేశాడు దర్శకుడు మణిరత్నం. ఒక గ్యాంగ్‌స్టర్, ఒక చిన్న కుర్రాడి కారణంగా ప్రాణాలు కాపాడుకుని, అతన్ని తనతో పాటు పెంచుకుంటూ ఉంటాడు. కొన్నాళ్లకు చాకులా తయారైన ఆ కుర్రాడు, గ్యాంగ్‌స్టర్ మీద తిరగబడతాడు. చివరికి వారిద్దరిలో ఎవరు మిగిలారు అనే లైన్‌తో ఇప్పటికే మనం ఎన్నో సినిమాలు చూశాం. ఈ సినిమాను కూడా దాదాపు అదే లైన్‌తో రాసుకున్నాడు మణిరత్నం. దానికి కాస్త ఫ్యామిలీ ఎమోషన్స్ టచ్ ఇచ్చే ప్రయత్నం చేశాడు. నిజానికి ఈ ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా గ్యాంగ్‌స్టర్ డ్రామాలో సరిగ్గా మిక్స్ అవ్వకపోవడంతో, ఇది ఒక సంపూర్ణమైన మణిరత్నం సినిమా ఫీలింగ్ కలగదు. ప్రేక్షకులందరూ చాలా హైప్‌తో సినిమా థియేటర్‌కు వస్తే, అది ప్రేక్షకులను పూర్తిగా కనెక్ట్ చేయలేక పోయింది. నిజానికి కమల్ హాసన్ లాంటి హీరోలు ఇలాంటి కథలు ఒప్పుకోవడం కాస్త ఇబ్బందికర అంశం. ఎందుకంటే, ఒకపక్క ఫ్యామిలీ మ్యాన్‌గా ఉంటూనే, మరోపక్క ఒక అఫైర్ నడుపుతూ ప్రేమా యణం సాగించేలాంటి పాత్రలో కమల్ హాసన్ కనిపించాడు. తెలుగులో వచ్చిన ఎన్నో గ్యాంగ్ స్టార్ డ్రామా సినిమాలు దాదాపు ఇదే లైన్లో సాగుతూ ఉంటాయి. కొత్తదనం ఆశించి ఈ సినిమాకి వెళితే మాత్రం ప్రేక్షకుడు నిరాశ చెందక తప్పదు. నటనలో ఆయన లోకనాయకుడనే మాటకు నిజమైన నిదర్శనంగా ఈ సినిమా నిలుస్తుంది. త్రిష స్క్రీన్ మీద కనిపించిన ప్రతిసారీ చూపు తిప్పుకోకుండా చేసింది. అభిరామి నటన ఎమోషనల్‌గా బాగా వర్కౌట్ అయి ంది. ఇక జోజూ జార్జ్, నాజర్ సహా మిగతా పాత్రధారులు అందరూ తమ పాత్రల పరిధి మేరకు నటించారు.



# రామోజీ ఫిలిం సిటీలో అగ్రతారల సందడి

**- ఎన్టీఆర్, ప్రభాస్ మూవీల చిత్రీకరణ**

రామోజీ ఫిల్మ్ సిటీలో సినిమాల చిత్రీకరణ హంగామా మళ్లీ మొదలయ్యింది. ప్రస్తుతం ప్రభాస్, ఎన్టీఆర్‌లు ఆర్ఎఫ్‌సీలో షూటింగ్‌లతో బిజీబిజీగా గడుపుతున్నారు. భారీ అంచనాలున్న పాన్ ఇండియా ప్రాజెక్టుల్లో ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ చిత్రం ముందు వరుసలో ఉంటుంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇటీవలే ఈ సినిమా చిత్రీకరణ అధికారికంగా మొదలైంది. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ సినిమా చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో భాగంగానే ఎన్టీఆర్‌తో పాటు- 2000 మంది జూనియర్ ఆర్టిస్ట్‌లతో ఈ చిత్రానికి సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. పీరియాడిక్ మాస్ యాక్షన్ కథతో రూపొందుతున్న ఈ సినిమాకి 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉంది. ఇందులో ఎన్టీఆర్ సరసన రుక్మిణీ వసంత్ నటిస్తున్నట్లు- సమాచారం. కల్యాణ్‌రామ్ నందమూరి, నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 జూన్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'సలార్', 'కల్కి2898ఏడీ' చిత్రాలతో వరుస విజయాలందుకొని జోరు మీదున్నారు అగ్రకథానాయకుడు ప్రభాస్. ప్రస్తుతం ఆయన తన తదుపరి సినిమాల చిత్రీకరణల్ని పరుగులు పెట్టిస్తున్నారు. ప్రభాస్ ప్రధాన పాత్రలో హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న చిత్రం 'ఫౌజీ' (వర్కింగ్ - టైటిల్). 1940ల కాలం నాటి కథతో వార్ డ్రామాగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది.